WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 16 జూన్ 2025

సంపుటి: 16 | సంచిక: 168
పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.



## సైప్రస్ చేరుకున్న ప్రధాని మోదీ..!

### ఎయిర్ పోర్ట్‌లో స్వాగతం

సైప్రస్ అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం (జూన్ 15) లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రధాని మోదీకి ఎయిర్ పోర్ట్‌లో సాదర స్వాగతం పలికారు. అధ్యక్షుడు మిగతా 2 లో..



## త్వరలో ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపు?

### ఫీజుల పెంపుకు ప్రైవేటు కాలేజీల కసరత్తు ప్రభుత్వం ముందుకు ప్రతిపాదన


తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. జూలై నెల మొదటి వారంలో కౌన్సిలింగ్ ఉంటుందని ఇప్పటికే ఉన్నత విద్యామండలి ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ ఫీజుల పెంపు చర్చ జోరుగా మిగతా 2 లో..

### టెహ్రాన్ నివాస భవనంపై

# దాడి..

### ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం దాడి

- సైనిక, ఆయుధ స్థావరాలపై దాడులు
- 78 మంది మృతి, వందల మందికి గాయాలు
- 9 మంది అధికారులు, శాస్త్రవేత్తలు మృతి
- ఇరాన్ డ్రోన్స్, మిస్సైల్స్ లతో ప్రతీకార దాడి
- ఇరాన్ దాడుల్లో 8 మంది మృతి
- 200 మందికి పైగా గాయాలు
- అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు రద్దు



### ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధాన్ని ఆపేస్తా 3 లో

ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం ఇరాన్‌పై దాడిని ప్రారంభించింది, ఇరాన్ ఇంధన, రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు చేసింది. మరోవైపు ఇరాన్ మరోసారి క్షిపణులతో దాడులకు దిగింది. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులు చనిపోయారని ఆరోపించింది. గత కొన్ని రోజులుగా ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులతో చమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. త్వరలోనే ఈ యుద్ధంలోకి అమెరికా రంగ ప్రవేశం చేసే అవకాశాలున్నాయి.ఇరాన్ లోని సైనిక, ఆయుధ స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. రెండు రోజులుగా జరుగుతున్న దాడుల్లో 9 మంది అధికారులు, శాస్త్రవేత్తలు మృతిచెందారు. ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో 78 మంది మృతిచెందగా వందల మంది గాయపడ్డారు. అందుకు ప్రతీకారంగా ఇరాన్ సైతం డ్రోన్స్, మిస్సైల్స్‌తో విరుచుకుపడుతోంది. కానీ ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ వ్యవస్థ ఆ దాడులను అడ్డుకోవడంలో విఫలమవుతోంది. శనివారం రాత్రి, ఆదివారం ఉదయం జరిగిన దాడుల్లో శిధిలా కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణులు ఇజ్రాయెల్ లోకి ప్రవేశించిన సమయంలోనే టెహ్రాన్ మిగతా 2 లో..

## ముందు పరిషత్, ఆ తర్వాత పంచాయతీ.. !!

- 15 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్
- కేబినెట్‌లో చర్చించాక ఎన్నికల తేదీపై స్పష్టత
- స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి
- చిచ్చురేపుతోన్న స్థానిక సంస్థల ఎన్నికలు..

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. ఈ నెలాఖరులోగా స్థానికఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. సోమవారం కేబినెట్‌లో చర్చించాక ఎన్నికల తేదీపై స్పష్టత వస్తుందని మంత్రి పొంగులేటి వివరించారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల అనంతరం.. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి మిగతా 2 లో..



## పుణేలో ఘోర ప్రమాదం

- ఇంద్రాయణి నదిపై కూలిన వంతెన
- 30 మంది పర్యాటకులు గల్లంతు



మహారాష్ట్రలోని పుణేలో ఆదివారం మధ్యాహ్నం పెద్ద ప్రమాదం జరిగింది. ఇంద్రాయని నదిపై నిర్మించిన వంతెన సగం కూలిపోయింది. వంతెన కూలిన సమయంలో చాలా మంది దాని మీద ఉన్నారు. దాంతో దాదాపు 25 నుంచి 30 మంది నదిలో పడి కొట్టుకుపోయారని స్థానికులు చెబుతున్నారు. పుణేలోని మావల్ లోని కుండ మాల్ లో ఇనుప వంతెన కూలిపోవడంతో కొంతమంది పర్యాటకులు నీటిలో పడి ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఈ ఘటన జూన్ 15న మధ్యాహ్నం 3.40 గంటలకు జరిగిందని తెలుస్తోంది. వంతెన కూలిన చోట రాళ్లు కూడా ఉన్నాయి. రాళ్లపై పడిన వారికి మిగతా 3 లో..

## కేదార్‌నాథ్ సమీపంలో కూలిన హెలికాప్టర్

### పైలట్ సహా 7 మంది మృతి

ఉత్తరాఖండ్‌లో హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. హెలికాప్టర్ కూలిన ఘటనలో పైలట్ సహా ఏడుగురు మృతిచెందడంతో విషాదం చోటుచేసుకుంది. గుప్త కాశి నుంచి కేదార్ నాథ్ ధామ్ కు బయలుదేరిన ఆర్యన్ ఏవియేషన్ హెలికాప్టర్ గౌరీకుండ్- సోన్ ప్రయాగ్ అడవులలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో పైలట్ సహా ఏడుగురు మరణించినట్లు అధికారులు చెబుతున్నారు. హెలికాప్టర్ క్యాష్ అయిన మిగతా 3 లో..



## బాసరలో విషాద ఘటన

- స్నానానికి దిగి ఐదుగురు యువకుల మృతి
- ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తింపు

నిర్మల్ జిల్లా బాసరలో గోదావరిలో స్నానానికి దిగి ఐదుగురు యువకులు మృతి చెందారు. ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది.నిర్మల్ జిల్లా బాసర వద్ద మిగతా 3 లో..



తెలంగాణలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలన్న రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ఫ్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఇంగ్లీష్, తెలుగు భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.

### ఉచితంగా

# సాంకేతిక బోధన..

- బెస్ట్ టీచింగ్ ఇన్ స్కూల్స్
- ప్రభుత్వ పాఠశాలల అత్యాధునిక బోధన
- తెలంగాణ ప్రభుత్వం వడివడిగా అడుగులు
- 6 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రముఖ సంస్థలతో ఎంఓయు కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ ఆ ఎన్జీవోలతో ఆదివారం నాడు ఒప్పందం చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను అందించనుంది ప్రభుత్వం. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ఇది సాధ్యం కానుంది. ఇందుకు నందన్ నీలేకణి మిగతా 2 లో..

## స్కిల్స్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వండి

### కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని కోరిన సీఎం పలు సంస్థలు రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సూచన

తెలంగాణలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేంద్ర మిగతా 3 లో..



### బనకచర్లతో తెలంగాణ నీటి హక్కులకు

# తీవ్ర నష్టం

- ఏపీ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోంది
- గోదావరి జలాల్లో తెలంగాణకు 969 టీఎంసీల వాటా
- రాష్ట్ర ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోండి
- రాష్ట్ర నీటి హక్కులకై బీఆర్ఎస్ తోడుగా నిలుస్తుంది
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీష్ రావు లేఖ



గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు వల్ల తెలంగాణ నీటి హక్కులకు తీవ్ర నష్టం కలుగుతుందని మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు తీసుకెళ్తుండటం అన్యాయమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం గోదావరి నుంచి 200 టీఎంసీల నీటిని బనకచర్లకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్టును డిజైన్ చేసి, కేంద్రానికి ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ సమర్పించడాన్ని హరీష్ రావు తీవ్రంగా వ్యతిరేకించారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఇంకా అనుమతులు రాకముందే ఏపీ ఇలా ఏకపక్షంగా వ్యవహరించడం తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర జలశక్తి మంత్రికి ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ జూన్ 13, 2025న లేఖ రాసినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హరీష్ రావు అభినందించారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు 2014 రాష్ట్ర పునర్విభజన మిగతా 3 లో..

## విమాన ప్రమాదంలో 278కి చేరిన మృతుల సంఖ్య

### ఎయిర్ ఇండియా దుర్ఘటనలో పెరిగిన మృతులు

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ మృతదేహాన్ని గుర్తించినట్లు ఆ రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘ్వీ తెలిపారు. రూపాణీ కుటుంబ సభ్యుల నమూనాలతో మృతదేహం డీఎన్ఏ సరిపోలిందని వెల్లడించారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ రూపానీ కుటుంబ సభ్యులను కలిసి డీఎన్ఏ సరిపోలిక గురించి తెలియజేసినట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి రుషికేశ్ పటేల్ మిగతా 3 లో..



# సంపాదకీయం

## ప్రజలే అంతిమ నిర్ణేతలు

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేష్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పోలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధంచినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగ్గటుకుంది. ప్రజాస్వామ్యబద్దంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగాలి.

## భారత్‌లో కోరలు చాస్తోన్న కరోనా మహమ్మారి

### 24 గంటల వ్యవధిలో 10 మంది మృతి
### 7500లకు చేరువలో పాజిటివ్ కేసులు

దేశంలో కరోనా కలవరం సృష్టిస్తోంది. రోజురోజుకు చాపకింద నీరులా వ్యాపిస్తోంది. దేశ వ్యాప్తంగా కరోనా కేసులు 7500లకు చేరువలో ఉన్నాయి. గడిచిన 24గంటల్లో 10మంది కొవిడ్‌తో చనిపోయారు. ఢిల్లీలో ముగ్గురు, కేరళలో ఐదుగురు, మహారాష్ట్రలో ఇద్దరు కరోనాతో మృతి చెందినట్లు అధికారులు చెప్పారు. ఇప్పటి వరకూ 97మంది కరోనా కాటుకు బలయ్యారు.



అత్యధికంగా కేరళలో 28మంది, మహారాష్ట్రలో 27మంది, ఢిల్లీ, కర్నాటకలో 11మంది చొప్పున మరణించారు. తమిళనాడులోను 7మంది కరోనాతో చనిపోయారు. ఇప్పటివరకూ దేశంలో 7383 కరోనా కేసులు నమోదయ్యాయి. కేరళలో 2007, గుజరాత్‌లో 1441, వెస్ట్ బెంగాల్ 747, ఢిల్లీ 682, మహారాష్ట్ర 578, కర్నాటక 573, తమిళనాడు 243, రాజస్థాన్ 192 అత్యధికంగా కేసులు నమోదయ్యాయి.ఇక తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌లో 101, తెలంగాణలో తొమ్మిది కరోనా కేసులు నమోదయ్యాయి. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వివరాల ప్రకారం.. 24గంటల్లో 212 మందికి కొవిడ్ పాజిటివ్‌గా తేలింది. దేశంలో నమోదైన మొత్తం కేసుల్లో ఢిల్లీ రెండోస్థానంలో ఉంది. కొవిడ్ కేసులకు కొత్త వేరియంట్ కారణమని భావిస్తున్నారు అధికారులు. వాటితో అంతగా ప్రమాదమేమీ లేదని.. గతంలో వేరియంట్ల తరహాలో ప్రాణాంతకం కావని పేర్కొన్నారు. అయితే, వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని ఆందోళన చెందాల్సిన పని లేదని నిపుణులు పేర్కొంటున్నారు. జలుబుతో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో బాధపడుతున్న రోగులు వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకొని.. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## టెహ్రాన్ నివాస భవనంపై దాడి..



మొదటిపేజీ తరువాయి..

అంతటా కొత్తగా పేలుళ్ల సంభవించాయి. ఈ దాడిలో గెలీలీ ప్రాంతంలోని ఒక అపార్ట్‌మెంట్ భవనంలో నలుగురు మరణించారని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ తాజా దాడులను నిలిపివేయాలని ఐక్యరాజ్యసమితి సైతం పిలుపునిచ్చింది. ఇజ్రాయెల్ మంత్రివర్గం సమావేశమైన సమయంలో అర్ధరాత్రి పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. దాడులు చేస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం, ఇరాన్ మీడియా సైతం ప్రకటించాయి. ప్రపంచ దేశాల నేతలు యుద్ధాన్ని నివారించడానికి అత్యవసరంగా పిలుపునిచ్చారు. 20 నెలల పోరాటం తర్వాత గాజాలో ఇరాన్ మద్దతుగల మిలిటెంట్ గ్రూప్ హమాస్‌ను నిర్మూలించేందుకు ఇజ్రాయెల్ మరోసారి దాడులు కొనసాగిస్తోంది. కాగా, శుక్రవారం ఇజ్రాయెల్ ఇరాన్ అణు కర్మాగారంపై దాడి తర్వాత నాటాంజ్ అణు కర్మాగారం నుంచి రసాయనాలు లీక్ అవుతున్నాయని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (%ఖూజూా%) డైరెక్టర్ జనరల్ రాఫెల్ మరియానో గ్రాస్సి తెలిపారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని ఉద్దేశించి ప్రసంగించిన %ఖూజూా% డైరెక్టర్ జనరల్ రాఫెల్ మరియానో గ్రాస్సి, ఇరాన్ 60 శాతం వరకు యురేనియంను అందిస్తున్న ఇరాన్ నాటాంజ్ అణు కర్మాగారం పైభాగం ధ్వంసం కావడం ఆందోళన పెంచింది.

## ఉచితంగా సాంకేతిక బోధన..

మొదటిపేజీ తరువాయి..

నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, అలక్ పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్ లాంటి పేరొందిన సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంఓయు కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయి. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేథ (%ూ×%) ఆధారిత ప్లాట్ ఫారమ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది. ఫిజిక్స్ వాలా ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ , క్లాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థులకు బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. ఖాన్ అకాడమీ 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత %ూజువీ% (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది. పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు , బాలికల అక్షరాస్యత మరియు విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ స్పెషల్ సెక్రటరీ హరిత, ప్రజ్వల ఫౌండేషన్ చీఫ్ డా.సునీతా కృష్ణన్, ఎక్‌స్టెప్ ఫౌండేషన్ సీఈవో జగదీష్ బాబు, ఫిజిక్స్ వాలా కో-ఫౌండర్ ప్రతీక్ మహేశ్వరి, పైజామ్ పౌండేషన్ ఫౌండర్ షోయబ్ దార్, ఖాన్ అకాడమీ ఇండియా ఎండీ స్వాతి వాసుదేవన్, ఎడ్యుకేట్ గర్ల్స్ సిఈవో గాయత్రి నాయిర్ లోబో, తదితరులు పాల్గొన్నారు.



## ముందు పరిషత్, ఆ తర్వాత పంచాయతీ.. !!

మొదటిపేజీ తరువాయి..

పొంగులేటి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. గెలిచే సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. చేయించుకోవడమే కాదు%ో% వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే చూసుకోవాలన్నారు. కాగా, రెండు రోజుల కిందట తెలంగాణ మంత్రి సీతక్క స్థానిక



అవకాశాలున్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామని స్పష్టంచేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి%ో% ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడారు. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ వస్తుందని పేర్కొన్నారు. నాయకులు ఎవరైనా ప్రజా రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని పొంగులేటి పేర్కొన్నారు. రాబోవు వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఎన్నికల షెడ్యూల్ వారంలో వస్తుందని వ్యాఖ్యానించారని ప్రచారం జరిగింది. అయితే తాను వారంలో స్థానిక ఎన్నికల షెడ్యూల్ వస్తుందని చెప్పలేదని, త్వరలో ఎన్నికలు వస్తాయని మాత్రమే చెప్పినట్లు తెలిపారు. తాను చేసినట్లు స్థానిక ఎన్నికల షెడ్యూల్ పై జరిగిన ప్రచారాన్ని ఖండించారు. స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పక్షాలు సిద్ధంగా ఉండాలని, త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదలవుందని సీతక్క అన్నారు. ఈ నెలాఖరులో స్థానిక ఎన్నికల షెడ్యూల్ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అయితే బీసీ రిజర్వేషన్లు అమలు కోసం కుల గణన చేశామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, హడావుడిగా ఎన్నికలకు ఎందుకు వెళ్తుందని బీఆర్ఎస్ నిలదీస్తోంది.

## కేదార్‌నాథ్ సమీపంలో కూలిన హెలికాప్టర్

సమాచారం అందగానే రెస్క్యూ టీం సంఘటనా స్థలానికి బయలుదేరింది. ప్రతికూల వాతావరణం కారణంగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ



హెలికాప్టర్ లో పైలట్ సహా 7 మంది ఉండగా.. ప్రమాదంలో అందరూ మరణించారు. ఎత్తైన ప్రదేశంలో ఈ ప్రమాదం జరిగింది, దాంతో రెస్క్యూ టీం ప్రమాద స్థలానికి చేరుకోవడంలో జాప్యం జరుగుతోంది. ఈ హెలికాప్టర్ లో దాని సామర్థ్యానికి మించి ఎక్కువ మంది ఉన్నారని ప్రచారం జరుగుతోంది.గౌరీకుండ్ లో అదృశ్యమైన హెలికాప్టర్ కూలిపోయిందని ఉత్తరాఖండ్ లా అండ్ ఆర్డర్ ఏడీజీ డాక్టర్ మురుగేషన్ తెలిపారు. క్రాష్ అయిన హెలికాప్టర్ లో ఓ పైలట్ సహా 7 మంది ఉన్నారు. మరింత సమాచారం కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ఆదివారం (జూన్ 15న) ఉదయం 5:17 గంటలకు, ఆర్యన్ కంపెనీ హెలికాప్టర్ కేదార్ నాథ్ నుండి గుప్త్ కాశి హెలిప్యాడ్ కు 6 మంది భక్తులతో బయలుదేరింది. ప్రతికూల వాతావరణం కారణంగా, అనుకోని పరిస్థితుల్లో హార్డ్ ల్యాండింగ్ జరగడంతో హెలికాప్టర్ క్రాష్ అయింది.హెలికాప్టర్ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. రుద్రప్రయాగ్ జిల్లాలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో భక్తులు మరణించడం బాధాకరం. ప్రస్తుతం %ాణ=ఖీ%, స్థానిక అధికారులు, ఇతర రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుంటున్నాయి. జూన్ 12 గుజరాల్ లోని అహ్మదాబాద్‌లో లండన్‌కు టేకాఫ్ అయిన కొంత సమయానికే ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది చనిపోగా, 11ఏ అనే సీటులోని రమేష్ విశ్వాస్ కుమార్ అనే ప్యాసింజర్ ప్రాణాలతో బటయపడ్డాడు. విమానం బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్ మీద కూలడంతో అందులోని 34 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

## త్వరలో ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపు?


మొదటిపేజీ తరువాయి..

నడుస్తోంది. ఇప్పటికే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ఫీజుల పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచాయి. దీనిపై సర్కారు ఏ విధంగా స్పందిస్తుందనేది ఉత్కంఠగా మారింది. తెలంగాణలో 175 ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. వాటిలో 19 యూనివర్శిటీ ప్రభుత్వ కాలేజీలు కాగా 154 ప్రైవేటు కళాశాలలు, రెండు ప్రైవేటు ఉన్నాయి. ఈ ఏడాది ఇంజినీరింగ్, వృత్తివిద్యా కళాశాలల్లో ఫీజుల నిర్ధారణపై మాత్రం ఓ క్లారిటీ రాలేదు. ఆయా ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు పెరిగిన ఖర్చుల దృష్ట్యా ఫీజు పెంపునకు అనుమతి కోరుతూ ప్రతిపాదనలను ఫీజుల నియంత్రణ మండలి (%ూాఖీ=జ%) ముందు పెట్టాయి. ఈ కాలేజీ యాజమాన్యాలు ప్రతిపాదించిన ఫీజుల పై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.అసలు ఈ ఫీజు పెంపుపై కాలేజీల సిఫార్సు ఎంటో తెలిస్తే పేరేంట్స్ షాక్ అవ్వాల్సిందే. ఎందుకంటే ఇంజినీరింగ్ కళాశాలలు ఇప్పుడున్న వార్షిక రుసుములను భారీగా పెంచాలని భావిస్తున్నాయి. దాదాపు 160 కాలేజీల వరకు వారి విజ్ఞప్తులను టీఏఎఫ్ఆర్సీ ముందు పెట్టగా.. కొన్ని కాలేజీలు ఏకంగా 50-80 శాతం ఫీజు పెంపునకు అనుమతి ఇవ్వాలని కోరాయట. సీబీఐటీ తో పాటు మరో 5 కాలేజీలు 2 లక్షలకు మించి ఫీజు ను పెంచాలని కోరాయి. లక్ష నుంచి రెండు లక్షల వరకు ఫీజు కోరుతున్న కళాశాలల సంఖ్య 65 కి పైగానే ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్వ్యాప్తంగా 40 కాలేజీల్లో లక్ష, ఆపై ఫీజు ఉంది. తొలిసారిగా పలు కళాశాలల్లో ఫీజు 2 లక్షల మార్కును చేరుకోవచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి.మూడేళ్లకోసారి రివైజ్ అయ్యే ఫీజులు ఈ ఏడాది పెంచితే మూడేళ్ల పాటు అవే ఉండనున్నాయి. మరి ఫీజు పెంపు ప్రతిపాదనలపై ప్రభుత్వం సమాలోచనలు జరుపుతున్నట్లు ఉన్నత విద్యామండలి చెబుతోంది. ఫీజుల ఖరారు ఆలస్యమైనా అడ్మిషన్స్ ప్రక్రియను మాత్రమే జులై మొదటివారంలోనే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అయితే కాలేజిల్లో ఎన్ని సీట్లు అనేది ఫైనల్ కావాల్సి ఉందని.. %ూXజుజు% అప్రూవల్ రావాల్సి ఉందని అధికారులు అంటున్నారు.

## సైప్రస్ చేరుకున్న ప్రధాని మోదీ..!

మొదటిపేజీ తరువాయి..

క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు జూన్ 15%-%16 వరకు ప్రధాని మోదీ రెండు రోజుల పాటు సైప్రస్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన ప్రధాని మూడు దేశాల పర్యటనలో భాగం. ఇందులో క్రొయేషియాలో ఒక స్టాప్, జూన్ 16%-%17న కెనడాలో జరిగే %+%7 సమ్మిట్‌లో పాల్గొనడం కూడా ఉంటుంది. సైప్రస్‌లో ఉన్న సమయంలో ప్రధాని మోదీ సైప్రియట్ నాయకత్వంతో ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. వాణిజ్యం, సాంకేతికత, విద్య, సాంస్కృతిక మార్పిడిలో సహకారాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తారు. %+%7లో కీలకమైన ప్రపంచ చర్చలకు ముందు యూరప్, దాని మిత్రదేశాలతో భారతదేశ దౌత్యపరమైన సంబంధంలో ఇది మరొక ముఖ్యమైన పురోగతిని సూచిస్తుంది.“సైప్రస్‌లో అడుగుపెట్టాను. విమానాశ్రయంలో నన్ను ప్రత్యేకంగా స్వాగతించినందుకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు నా కృతజ్ఞతలు. ఈ పర్యటన ఇండియా-సైప్రస్ సంబంధాలకు, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడి, మరిన్ని రంగాలలో గణనీయమైన ఊపును జోడిస్తుంది” అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. దాదాపు 23 సంవత్సరాల తర్వాత సైప్రస్ ద్వీప దేశంలో పర్యటించిన ప్రధానిగా మోదీ నిలిచారు. ఈ పర్యటన ఇండో-సైప్రియట్ సంబంధాలకు ప్రోత్సాహకంగా మాత్రమే కాకుండా, సైప్రస్‌లో మూడో వంతు ఆక్రమించిన టర్కీకి దౌత్య సందేశంగా కూడా భావిస్తున్నారు. గత నెలలో ‘ఆపరేషన్ సిందూర్’ సందర్భంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చినందుకు టర్కీపై ఇండియా ఆగ్రహంగా ఉంది.



## పుణేలో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

తీవ్ర గాయాలు కాగా, పలువురు నదిలోని నీటి ప్రవాహానికి కొట్టుకుపోయారు. పింప్రి–చింఛ్వాడ్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని తలేగావ్ దాభడే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కుండమాలను దాటడానికి ఒక వంతెన ఉంది, ఇక్కడ నుండి అటువైపు వెళ్లడానికి అదొక్కటే మార్గం. కానీ దురదృష్ణవశాత్తూ ఈ వంతెన కూలిపోయింది.ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. కొంతమంది ఇంద్రాయని నదిపై ఉన్న



వంతెనపై నిలబడి ఫోటోలు తీసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా బ్రిడ్జి కూలిపోయింది. దాంతో పలువురు నీళ్లలో పడిపోయారు. ఎంతమంది మునిగిపోయారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రాథమిక సమాచారం ప్రకారం దాదాపు 25 నుంచి 30 మంది నీటిలో పడి కొట్టుకుపోయారు. సంఘటనా స్థలంలో దాదాపు 200 మంది పర్యాటకులు ఉన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత, రెస్క్యూ ఆపరేషన్లకు ఏ ఇబ్బంది కలగకుండా పర్యాటకులను అక్కడి నుంచి తరలించారు.చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఈ వంతెన వద్దకు వస్తుంటారు. సెలవు రోజుల్లో అక్కడ రద్దీ అధికంగా ఉంటుంది. ఇక్కడి దేవాలయాన్ని దర్శించుకుంటారు. ప్రస్తుతం, %చీణ=ఖీ% రెండు బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్న ఈ వంతెనపై కొంతమంది బైక్‌లతో చేరుకున్నారని తెలుస్తోంది. ఎక్కువ బరువును మోసే సామర్థ్యం లేక వంతెన కూలిపోయింది. వంతెన కండీషన్ సరిగ్గా లేదని గతంలోనే అధికారులకు ఫిర్యాదులు అందాయి. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వంతెన శిథిలావస్థకు చేరుకుందని స్థానికులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా పుణేలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెస్క్యూ ఆపరేషన్లు వేగవంతం చేశారు. పర్యాటకులను రక్షించడానికి 20 వరకు అంబులెన్స్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. సాయంత్రం కావడంతో రెస్క్యూ ఆపరేషన్లను వేగవంతం చేస్తున్నారు. జిల్లా ప్రధాన కార్యాలయం నుండి పలు టీమ్స్ అక్కడికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. నది ప్రవాహం దిశలో ఉన్న గ్రామాల్లోనూ వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## బాసరలో విషాద ఘటన

మొదటిపేజీ తరువాయి..

గోదావరి నదిలో స్నానం చేస్తూ ఐదుగురు యువకుల మృతి చెందడం పట్ల తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ కి ఓ చెందిన కుటుంబం బాసర సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చి ఆదివారం (జూన్ 15న) ఉదయం గోదావరి లో స్నానానికి వెళ్ళి ఐదుగురు యువకులు గల్లంతై మృతి చెందారని సమాచారం తీవ్రంగా కలిచివేసిందన్నారు మంత్రి పొన్నం. ప్రాజెక్ట్ ల వద్దకు నదుల వద్దకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల జనవరిలో కొండపోచమ్మ సాగర్ లో ఐదుగురు యువకులు, వారం రోజుల క్రితం మేడిగడ్డ



ప్రాజెక్ట్ లో పడి ఆరుగురు యువకులు మృతి చెందరు. ఇలాంటి ఘటనలు జరగకుండా తల్లిదండ్రులు వారి పిల్లలను నదులు ,కాలువలు ప్రాజెక్ట్ ల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్ట్ ల ,కాలువల వద్ద లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రేపటి మంచి భవిష్యత్ కలిగిన యువకులు ఇలా చనిపోవడం బాధాకరమని వారి కుటుంబానికి దైర్యం ప్రసాదించాలని ఆ దేవుడిని వేడుకున్నారు. బాసర గోదావరి నదిలో మృతి చెందిన ఐదుగురు యువకులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

బనకచర్లతో తెలంగాణ నీటి హక్కులకు

## తీవ్ర నష్టం

మొదటిపేజీ తరువాయి..

చట్టంతో పాటు నదీ జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘించడమేనని ఆయన స్పష్టం చేశారు. వెంటనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు.గోదావరి జలాల్లో తెలంగాణకు 969 టీఎంసీల వాటా ఉందని, ఇప్పటివరకు వినియోగం 600 టీఎంసీలకు పెరిగిందని హరీష్ రావు తన లేఖలో వివరించారు. గోదావరి నదిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, సీతమ్మసాగర్, సమ్మక్కసాగర్ వంటి బ్యారేజీల ద్వారా 19 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగిందని గుర్తు చేశారు. చెరువులు, చెక్ డ్యాములు, మిషన్ కాకతీయ, కాల్వల ద్వారా గోదావరి నీటిని వ్యవస్థీకృతంగా వినియోగంలోకి తెచ్చామని పేర్కొన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల అదనపు నివేదిక, సమ్మక్కసాగర్, వార్ధా (బీఆర్ అంబేద్కర్ ప్రాజెక్టు), కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా, ట్రైబ్యునల్ పరిధి పోలవరం ద్వారా 80 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించినట్లయితే, గోదావరి ట్రిబ్యునల్ అనుబంధం 'సీ' ప్రకారం తెలంగాణకు కృష్ణా జలాల్లో అదనంగా 157.5 టీఎంసీలు హక్కుగా లభించాల్సిన వాటా ఉందని హరీష్ రావు గుర్తు చేశారు. ఈ 157.5 టీఎంసీలను నికర జలాల కేటాయింపులు లేని పాత ప్రాజెక్టులకు (ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు–రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు) వాడుకునే వెసులుబాటు తెలంగాణకు కలుగుతుందని వివరించారు. ఏపీ వానాకాలపు వరదజలాలే తరలిస్తామని చెబుతున్నప్పటికీ, గోదావరి ట్రిబ్యునల్ అవార్డులో "%ఖ్రీశ్రీ ఖ్షవతీం%" అనే పదమే ఉందని, అదనపు జలాలు అనే



అంశం గోదావరి అవార్డులో లేదని నిపుణుల అభిప్రాయాన్ని హరీష్ రావు లేఖలో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ మీకు తోడుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ఒంటరిగానే బరిలోకి బీజేపీ

- ఉచితాలకు బిజెపి ఎప్పుడు వ్యతిరేకం కాదు
- తెలంగాణలో పసుపు బోర్డు మేమే తెచ్చాం
- బిజెపిలో బీసీలకు ప్రాధాన్యం కల్పించాము
- 50 శాతం బిజెపి మండల అధ్యక్షులుగా బీసీలు
- అధ్యక్ష పదవి చేపట్టాలంటే రూల్స్ ఉంటాయి
- రెండుసార్లు క్రియాశీల సభ్యుడు అయి ఉండాలి
- ఈటల రాజేందర్ కు ఆ నిబంధన వర్తించదు
- నేను పిలిస్తే చిరంజీవి బీజేపీలోకి వస్తారు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



తెలంగాణలో తమకు ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అని కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. నేడు తన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో



ఆదివారం చిట్ చాట్ లో కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను పిలిస్తే టాలీవుడ్ నటుడు చిరంజీవి కచ్చితంగా బిజెపిలో చేరతారని తన మనసులో మాట బయటపెట్టారు. సినీ ఇండస్ట్రీలో పలువురితో బిజెపికి సత్సంబంధాలు ఉన్నాయని.. కొందరు తమ పార్టీలో చేరి కేంద్ర మంత్రులు సైతం అయ్యారని గుర్తు చేశారు. మరికొందరు పార్టీలో చేరి విమర్శలు చేసి వెళ్లిపోయారని చెప్పారు.బిజెపి, కాంగ్రెస్ ఒకటేనని ఎవడో పనికిమాలిన వాడు చేసిన వ్యాఖ్యలకు నేను సమాధానం చెప్పాలా అంటూ కిషన్ రెడ్డి మండిపడ్డారు. కుటుంబ పాలన, అవినీతి రాజకీయాలకు బిజెపి ఎప్పుడు వ్యతిరేకమేనని స్పష్టం చేశారు.

త్వరలో తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇస్తున్న నిధులను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతామన్నారు. టిఆర్ఎస్ లో తర్వాత అధ్యక్షుడు ఎవరో అందరికీ తెలుసు. ఆ పార్టీలో డైనింగ్ టేబుల్ మీద నిర్ణయాలు జరుగుతాయి. బిజెపిలో అలాంటి పరిస్థితి ఎన్నటికీ ఉండదు. బిజెపిలో బీసీలకు ప్రాధాన్యం కల్పించాము. 50 శాతం బిజెపి మండల అధ్యక్షులుగా బీసీలు ఉన్నారు. స్థానిక ఎన్నికలు పూర్తయ్యాక మరోసారి ప్రజల్లోకి వెళతాం. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి చేపట్టాలంటే రెండుసార్లు క్రియాశీల సభ్యుడు అయి ఉండాలి. కానీ ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన ఈటెల రాజేందర్ కు ఆ నిబంధన వర్తించదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం దృష్టిలో ఉంచుకొని పథకాలు అమలు చేయాలని, ఉచితలకు బిజెపి ఎప్పుడు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

తెలంగాణలో పసుపు బోర్డు, జహీరాబాద్ లో ఇండస్ట్రియల్ పార్క్, వరంగల్ కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తెచ్చింది తామే అన్నారు. ఏపీ రాజధాని అమరావతికి సైతం విభజన చట్టంలో పేర్కొన్న ప్రకారం కేంద్రం నిధులు అందించి సహకరిస్తుందన్నారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ జాతీయ నేతగా ఎదగాలని చూస్తున్నారు. కానీ తెలంగాణలో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారితో కలిసి పనిచేసే పార్టీ ఎంఐఎం అని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. అసదుద్దీన్ తీరు నచ్చక ముస్లిం నేతలు ఆయనను పిట్టలదొర అని అంటారని తెలిపారు. తమ వల్లే రాష్ట్రం వచ్చిందని కాంగ్రెస్ చెబితే ఈడ్చి తన్నాలి. తెలంగాణ కోసం ఎంతో చేసిన పార్టీ తమదేనని, కేంద్రం నిధులు ఇచ్చి సహకరిస్తుందని తెలిపారు. చిరంజీవి సోదరుడు, పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగా సేవలు అందిస్తున్నారు. జనసేన అధినేత ప్రధాని మోదీకి అత్యంత ఆప్తుడిగా మారిపోయారు. దక్షిణాది బీజేపీ రాజకీయాలకు వీలుచిక్కినప్పుడల్లా తన వంతు సహకారం అందిస్తున్నారు. కిషన్ రెడ్డి అన్నట్లుగా నిజంగానే చిరంజీవి బీజేపీలో చేరతారా అనే చర్చ మొదలైంది. గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించి లక్ పరీక్షించుకున్నారు. అది బెడిసి కొట్టడంతో తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. రాజ్యసభకు పంపించడంతో పాటు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ బాధ్యతలు అప్పగించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రాజకీయాల నుంచి వైదొలిగిన చిరంజీవి మళ్లీ అటువైపు రానని గతంలోనే స్పష్టం చేశారు. సినిమాలే తనకు జీవితమన్నారు.

## ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధాన్ని ఆపేస్తా

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
### ఇరు దేశాలు ఒప్పందాలు చేసుకోవాలని సూచన

ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ రెండు దేశాలూ ఓ ఒప్పందానికి రావాల్సిన అవసరముందని అన్నారు. తాను కూడా ఆ దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన మధ్యవర్తిత్వంతో ఎన్నో దేశాల మధ్య శాంతి నెలకొందని చెప్పిన ట్రంప్, ఆ క్రెడిట్ మాత్రం తానెప్పుడూ



తీసుకోలేదని అన్నారు. ఈ మేరకు తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. కేవలం తన వల్లనే నెల రోజుల క్రితం భారత్–పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని మరోసారి చెప్పుకొన్నారు. అయితే, ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత్ గతంలోనే కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ఇజ్రాయెల్–ఇరాన్‌ల మధ్య సంధి కుదురుస్తానని మరోసారి ట్రంప్ చెప్పారు. తాను తొలిసారి అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో సెర్బియా–కొసోవో, ఈజిప్ట్ – ఇథియోపియా మధ్య వివాదాలను పరిష్కరించినట్లు ఆయన చెప్పారు. అదే విధంగా త్వరలోనే ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కూడా శాంతి ఒప్పందం ఏర్పడుతుందని అన్నారు. దీని కోసం ఇప్పటికే చాలా సమావేశాలు నిర్వహించానని, పలువురితో సంప్రదింపులు జరిపానని ట్రంప్ రాసుకొచ్చారు.

## స్కిల్స్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి సూచించారు. హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో



పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి సూచించగా, తెలంగాణలో తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసి, దానిని ఐటీఐలతో అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై ముఖ్యమంత్రి ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అభినందించారు. జాతీయ నైపుణ్య శిక్షణ కింద యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు.ఐటీఐలన్నింటికీ ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కేంద్ర మంత్రి కోరగా, రాష్ట్రవ్యాప్తంగా ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు వెంటనే అధికారులను ఆదేశించారు. ఆధునిక పరిశ్రమ అవసరాలకు తగినట్లుగా ఐటీఐల సిలబస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, ఇందుకోసం ప్రత్యేక కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## విమాన ప్రమాదంలో 278కి చేరిన మృతుల సంఖ్య

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు.ఇప్పటిదాకా 32 మంది మృత దేహాలను డీఎన్ఏ పరీక్ష ద్వారా గుర్తించామని బీజే వైద్య కళాశాల అదనపు సివిల్ సూపరింటెండెంట్ డాక్టర్ రజనీశ్ పటేల్ తెలిపారు. 14 మంది మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. ప్రమాద తీవ్రత వల్ల చాలా వరకు గుర్తుపట్టలేని విధంగా మృతదేహాలు కాలిపోవడంతో డీఎన్ఏ టెస్టులు చేస్తున్నామన్నారు. ఒక్కో పరీక్షకు ఎక్కువ సమయం పడుతుండడం డెడ్ బాడీల గుర్తింపు ఆలస్యం అవుతోందన్నారు. బాధితుల కుటుంబాలతో సమన్వయం చేసుకోవడానికి 230 బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మృతులు ఉదయపుర్, వడోదర, ఖేడా, మెహ్సానా, అహ్మదాబాద్, బోటాడ్ జిల్లాలకు చెందినవారని స్పష్టం చేశారు. విషాదం జరిగిన మూడు రోజుల తర్వాత డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులను గుర్తించే ప్రక్రియ వేగవంతమైంది. మూడు దశాబ్దాలలో దేశంలో జరిగిన అత్యంత దారుణమైన విమాన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నేతృత్వంలోని వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు దర్యాప్తు చేపడుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యాయి. గత మూడు రోజులుగా ఏఏఐబీ బృందం ఘటనాస్థలిలో ఉండి దర్యాప్తు చేపడుతోందని రాష్ట్ర సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. బ్లాక్ బాక్స్ రికవరీ దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన భాగమని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బంచా నిధి పాణి అన్నారు. బ్లాక్ బాక్స్ బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌లో ఇరుక్కుపోయిందన్నారు. దాన్ని అధికారులు గుర్తించారని పేర్కొన్నారు. క్రేన్లు, కార్మికులు, ఇంజనీర్లను అందించాలని ఏఏఐబీ తమను కోరిందని, అందుకు సహకరించామన్నారు.మరోవైపు, విమాన ప్రమాదంలో మరణించినవారి సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. దుర్ఘటనలో మరణించినవారి సంఖ్య ఆదివారానికి 278 కు చేరిందని అధికారులు వెల్లడించారు. ప్రమాదస్థలిలో శిథిలాల నుంచి మృతదేహాలను వెలికితీస్తున్నామని తెలిపారు.

# దేశానికి ఆదర్శం కాళేశ్వరం

### దానిని ఉపయోగించే పని చేయండి: మాజీమంత్రి వేముల సూచన

నిజామాబాద్,జూన్15 ): తెలంగాణలో గత సిఎం కెసిఆర్ అనుసరించిన రైతు విధానాలను కాంగరెస్ పాటించివుంటే రైతులకు ఇన్ని కష్టాలు వచ్చివుండేవి కావని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేమలు ప్రశాంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరంను ఎలా ఉపయోగించుకోవాలో కూడా వీరికి తెలియడం లేదన్నారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవన్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని అన్నారు. ఇప్పటికే తెలంగాణ వ్యవసాయ రంగంలో ఓ రోల్ మాడల్‌గా నిలిచిందని అన్నారు. రైతుబీమా పథకం దేశానికే మార్గదర్శకంగా మారనుందని అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలని తపించిన కెసిఆర్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా అనేకానేక చర్యలు తీసుకుని ముందుకు నడిపించారని అన్నారు. అయితే కాంగ్రెస్ ఇవన్నీ పక్కన పెట్టి కాళేశ్వరంపై బురదజల్లే చర్యలకు ఉపక్రమించిందని అన్నారు. తెలంగాణ రైతులకు అండగా ఉంటూ వ్యవసాయరంగంలో నంబర్‌వన్ రాష్ట్రంగా నిలిపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు బీమా అమలు చేసిన ఏకైక రాష్ట్రం మనదేనని అన్నారు. ఏ కారణం చేతనైనా రైతు మరణిస్తే నామినీకి పది రోజుల్లో రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందించామని చెప్పారు. అందుకే ఈ పథకాలను తెలుసుకున్న దేశంలోని అన్ని రాజకీయపార్టీలు కేసీఆర్‌ను కొనియాడాయన్నారు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ రైతుబీమా పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. కాళేశ్వరంలో నీళ్లు ఎలా లిఫ్ట చేయాలో తెలియక పొలాలు ఎండబెట్టారని, ప్రాజెక్టుల్లో నీరు చేరకుండా చేశారని అన్నారు. కాళేశ్వరం సహా చేపట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తయితే ఇక సాగునీటికి ఢోకా ఉండదన్నారు. ఇప్పటికే చెరువుల పునరుద్దరణ కారణంగా జలకళను సంతరించుకున్నాయని అన్నారు. దీంతో సేద్యం అన్నది రైతుకు భారం కాబోదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకున్నామని పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే కాంగ్రెస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టాలని పేర్కొన్నారు.





# ఎండ నుంచి చర్మాన్ని కాపాడతాయి

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు.

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు. అందులో ఉండే కొన్ని రకాల పోషకాలు, సమ్మేళనాలే చర్మంపై ఎండ పడినప్పుడు కందిపోకుండా కాపాడతాయట. మరి ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా..?

ఈ పండ్లు..

ఎండ కారణంగా చర్మం కందిపోకుండా ఉండడానికి పండ్లు ఎంతగానో సహకరిస్తాయి. ముఖ్యంగా దానిమ్మ, స్ట్రాబెర్రీ, జామ.. వంటి పండ్లలో ఉండే పోషకాలు ఇందుకు బాగా దోహదం చేస్తాయి. దానిమ్మలో పుష్కలంగా లభించే ఎల్లాజిక్ ఆమ్లం సూర్యరశ్మి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు మేనుపై పడకుండా అడ్డుకుంటుంది. అలాగే చర్మంలో కొత్త కణాలను ఉత్పత్తి చేసి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇక స్ట్రాబెర్రీలో అధికంగా లభించే విటమిన్ సి కూడా ఈ సమస్య దరిచేరకుండా కాపాడుతుంది. అలాగే బ్లూబెర్రీ, రాస్బెర్రీ.. వంటివి కూడా ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంలో సమర్థంగా పనిచేస్తాయి. ప్రస్తుతం ఏ కాలంలోనైనా విరివిగా లభించే జామ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంతో పాటు చర్మ క్యాన్సర్, ఇతర మేని సంబంధిత సమస్యలు రాకుండా సంరక్షిస్తాయి. వీటితో పాటు పుచ్చకాయ, కివీ, యాపిల్.. వంటి పండ్లూ చర్మానికి ఎండ నుంచి రక్షణ కల్పిస్తాయి.

గ్రీన్ టీ తాగుతున్నారా?

గ్రీన్ టీ.. అధిక బరువు సమస్యతో బాధపడేవారు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేవారు ఈ టీ తాగుతుంటారు. ఇందులో ఉండే పోషకాలు ఆరోగ్యం, ఫిట్నెస్పరంగా దోహదం చేయడం మాత్రమే కాదు.. ఎండ నుంచి చర్మానికి తగిన రక్షణ సైతం కల్పిస్తాయి. ముఖ్యంగా ఇందులో ఉండే ట్యానికామ్లం, ఇతర సమ్మేళనాలు ఎండ కారణంగా చర్మం కందిపోకుండా కాపాడతాయి. కాబట్టి గ్రీన్ టీ తాగే వారిలో సన్బర్న్ సమస్య చాలా తక్కువగా ఉంటుందంటున్నారు శాస్త్రవేత్తలు.

టొమాటోతో టాటా..

మార్చితో మొదలయ్యే ఎండలు దాదాపు జూన్ వరకూ కొనసాగుతాయి. ఈ మూడునాలుగు నెలల పాటు చర్మాన్ని ఎండ నుంచి సంరక్షించుకోవాలంటే కొద్దిగా ఆలివ్ నూనెలో పావు కప్పు టొమాటో పేస్టు కలుపుకొని రోజూ తీసుకోవడం వల్ల ఎండ వల్ల చర్మం కందిపోకుండా జాగ్రత్తపడచ్చు. ఎందుకంటే టొమాటోలో ఎక్కువగా లభించే లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి అధిక సమయం రక్షణ కల్పిస్తుంది. అంతేకాదు.. ఈ రెండు పదార్థాలూ ఆరోగ్యానికీ ఎంతో మంచివి.

ఆలూతో..

బంగాళాదుంప.. దీంతో చేసిన వంటకాలంటే చాలామందికి ఇష్టం. అయితే ఇది సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడడంలో బాగా సహకరిస్తుంది. ఇది మేనిమెరుపుకీ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే పిండి పదార్థాలు ఎండ వల్ల చర్మం కందిపోకుండా రక్షిస్తాయి. ఈ క్రమంలో బంగాళాదుంపను మెత్తగా చేసుకొని చర్మంపై ఎండ తగిలే ప్రదేశంలో రాస్తే సరి..!

# పోషకాల ఖర్జూరాలు.. అందుకే ఎంతో మేలు!

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

పొటాషియం ఎక్కువగా లభించే ఖర్జూరాలు తినడం వల్ల గుండె కొట్టుకునే రేటు, రక్తపోటు అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చు.

ఖర్జూరం పండ్లలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, విటమిన్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం.

ఖర్జూరాల్లో కొలెస్ట్రాల్, క్యాలరీలు తక్కువగా.. ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగి.. బరువు అదుపులో ఉంచుకోవచ్చు.

ఖర్జూరం పండ్లలో యాంటీఆక్సిడెంట్ల రూపంలో ఉండే విటమిన్ 'ఎ' కంటికి చాలా మంచిది. ఈ పండు వల్ల రేచీకటి, ఇతర కంటి సమస్యలు కూడా దూరమవుతాయి.

క్యాల్షియం, మెగ్నీషియం, కాపర్.. వంటి ఖనిజాలు ఈ పండులో అధికంగా లభిస్తాయి. క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా ఉంచడానికి.. కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి.. మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

ఖర్జూరాలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు.. బాగా సన్నగా ఉండి బరువు పెరగాలనుకునే వారికీ మంచి ఫలితాన్నిస్తాయి.

ఖర్జూరం పండు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. అందుకే రంజాన్ ఉపవాస దీక్షల సమయంలో ఈ పండుని ఆహారంగా తీసుకుంటారు.

మలబద్ధకంతో బాధపడేవారు కొన్ని ఖర్జూరాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున వాటిని తిని, ఆ నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది.

ఖర్జూరంలో ఉండే వివిధ పోషకాలు శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి.

ఖర్జూరాల్లో ఉండే విటమిన్ 'బి6' వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఖర్జూరాలు తమ వంతు పాత్ర పోషిస్తాయి.

మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రం సరిగ్గా రాకపోవడం.. మొదలైన సమస్యలతో బాధపడేవారు ఖర్జూరం తినడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# సన్‌ఫ్లవర్ గింజలతో.. కొత్త మెరుపు!



చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.

### చర్మం శుభ్రపడటానికి..

సన్ఫ్లవర్ గింజలతో తయారుచేసిన స్క్రబ్ ఉపయోగించడం ద్వారా చర్మం, చర్మరంధ్రాలు శుభ్రపడి కొత్త కళ సంతరించుకొంటుంది. ఈ ఫలితాన్ని పొందడానికి.. అరకప్పు పొద్దుతిరుగుడు గింజలను తీసుకొని మిక్సీలో వేసి పొడిలా తయారుచేసుకోవాలి. దీనికి కొద్దిగా నీరు కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకొని గాజు సీసాలో వేసి ఫ్రిజ్లో భద్రపరుచుకోవాలి. ఈ మిశ్రమంతో రోజూ ముఖాన్ని, మెడను రుద్దుకొంటూ ఉంటే.. చర్మం శుభ్రపడటంతో పాటు తగిన పోషణ అంది ఆరోగ్యంగా తయారవుతుంది.

### పొడిబారిన చర్మానికి..

పొద్దుతిరుగుడు గింజలను రెండు నుంచి మూడు గంటల పాటు ఎండలో ఉంచాలి. ఆ తర్వాత వాటిని మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు మరీ మెత్తగా కాకుండా.. కాస్త గరుకుగా ఉండేలా చూసుకోవాలి. దీన్ని గాజు సీసాలో భద్రపరుచుకోవాలి. ఇలా తయారుచేసిన పొడిని టీస్పూన్ పరిమాణంలో తీసుకొని.. దీనికి మరో టీస్పూన్ వెన్న తొలగించని పాలు, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావుగంట నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఈ ప్యాక్ ముఖంపై పేరుకొన్న మురికిని తొలగిస్తుంది. చర్మానికి తేమనందించి పొడి చర్మం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అలాగే చర్మఛాయ సైతం మెరుగుపడుతుంది. ఈ ప్యాక్ని వారానికోసారి వేసుకోవడం ద్వారా చక్కటి ఫలితం కనిపిస్తుంది.

### మిశ్రమ చర్మతత్వం ఉంటే..

మిశ్రమ చర్మతత్వం కలిగిన వారికి చర్మంపై ప్యాచెస్ మాదిరిగా అక్కడక్కడా పొడిగా కనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి వారికి పొద్దుతిరుగుడు గింజలతో తయారుచేసిన ఫేస్ప్యాక్ చక్కగా నప్పుతుంది. దీనికోసం పై పద్ధతిలో తయారుచేసి పెట్టుకొన్న సన్ఫ్లవర్ గింజల పొడిని టీస్పూన్ తీసుకోవాలి.

దీనికి కొద్దిగా గంధం పొడి, రోజ్వాటర్ కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత తడివస్త్రంతో ముఖం తుడుచుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై డ్రై ప్యాచెస్ పోవడంతో పాటు.. చర్మం సైతం అందంగా కనిపిస్తుంది.

# కిడ్డీపూల్.. ఇలా శుభ్రం చేయాలట!



స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్స్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు.స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్స్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయని చెబుతున్నారు.

పూల్ని శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లల విసర్జితాల వల్ల కిడ్డీపూల్ అపరిశుభ్రంగా తయారవుతుంది. కాబట్టి పూల్ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

బ్లీచ్తో..

కిడ్డీపూల్ని బ్లీచ్, బోరాక్స్తో శుభ్రం చేయచ్చు. బ్లీచ్ దుస్తులపై పడే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్రూమ్స్, కిచెన్ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీపూల్లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే దీనికి క్లోరిన్ కూడా కలపచ్చు.

ప్రతివారం కిడ్డీపూల్ని శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీ పూల్స్ అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్టర్ను ఏర్పాటు చేయచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. ఈ క్రమంలో పూల్ సరఫరా చేసే కంపెనీ సూచనలు పాటిస్తే మంచిది.

పిల్లలు పూల్లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం. స్విమ్మింగ్కు ముందు పూల్ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.

ఒకవేళ నీరు మురికిగా ఉంటే.. ఆ నీటిని పారబోసి, పూల్ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి.



# లక్షల జీతం వద్దనుకుని.. చీరల వ్యాపారం ప్రారంభించి..!



సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు.. చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్షీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది.సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు.. చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్షీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది. కొన్నాళ్లు ఎంతో ఉత్సాహంగా విధుల్లో కొనసాగింది. అయితే ఒకానొక సమయంలో తన ఉద్యోగంలో అసంతృప్తికి లోనైన ఆమె.. తన అంతిమ లక్ష్యం ఉద్యోగం కాదు, వ్యాపారమన్న విషయాన్ని గ్రహించింది. నెల తిరిగేసరికి లక్షలు కురిపించే ఉద్యోగాన్ని వదిలేస్తానంటే అందరూ వారించారు. అయినా వాళ్ల మాటలు పట్టించుకోకుండా వ్యాపారంలోకొచ్చి పలు సవాళ్లూ ఎదుర్కొందామె. అయినా స్వీయ నమ్మకమే తన వ్యాపారాన్ని నిలబెట్టిందంటోన్న రాధిక.. తన వ్యాపార ప్రయాణాన్ని ఓ షార్ట్ వీడియో రూపంలో ఇటీవలే ఇన్స్టాలో పంచుకుంది. ప్రస్తుతం అది వైరలవుతోంది.

### ఐఐటీల్లో చదవాలని..!

గురుగ్రామ్కు చెందిన రాధికది మధ్యతరగతి కుటుంబం. చిన్నతనం నుంచి చదువు, ఇతర వ్యాపకాల్లో చురుగ్గా ఉండే ఆమె.. స్కూలింగ్లోనే ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్లో చక్కటి ప్రతిభ కనబరిచిన ఆమె.. ఐఐటీరూర్కీలో 'బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్' పూర్తిచేసింది. ఇందులో టాప్2 ర్యాంకు సాధించిన రాధిక.. ఆపై 'ఐఐఎంఅహ్మదాబాద్'లో ఎంబీఏ చదివింది. తాను కోరుకున్నట్లుగానే మాస్టర్స్ చదివే క్రమంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్లోనే ప్రముఖ సంస్థలో ఉద్యోగం సంపాదించిందామె. మంచి ఉద్యోగం, లక్షల్లో జీతం.. ఇలా చిన్న వయసులోనే తన లక్ష్యాన్ని చేరుకోవడంతో ఆమె సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఇదే ఉత్సాహంతో ఉద్యోగంలో చేరింది రాధిక.

### 'వ్యాపారమా? వద్ద'న్నారు!

'తానొకటి తలిస్తే.. దైవం మరొకటి తలచినట్లు..' నచ్చిన ఉద్యోగంలోనే చేరినా, లక్షల కొద్దీ జీతం అందుకుంటున్నా.. రోజులు గడిచే కొద్దీ ఉద్యోగంపై ఆసక్తిని క్రమంగా కోల్పోయింది రాధిక. దాంతో తన అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించిందామె. అయితే నిత్యం సవాళ్లను ఎదుర్కోవడానికి ఇష్టపడే ఆమె.. సవాళ్లతో కూడిన వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాలనుకుంది.'నచ్చిన ఉద్యోగంలో చేరాక కొన్నాళ్లు ఉత్సాహంగానే అనిపించింది. కానీ తర్వాత్తర్వాత నా అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించా. ఏదో తెలియని అసంతృప్తి వెంటాడేది. అయితే నేనో పెద్ద శారీ లవర్ని. ఈ ఇష్టాన్నే వ్యాపారంగా ఎందుకు మలచుకోకూడదు? అని ఆలోచించా. ఈ క్రమంలోనే ఉద్యోగం వదిలేసి చీరల వ్యాపారం చేస్తానంటే అటు మా ఇంట్లో వాళ్లు, ఇటు స్నేహితులు ఎవరూ ఒప్పుకోలేదు. బంగారం లాంటి ఉద్యోగం వదిలేసి చీరలు అమ్ముతావా? అందులో నష్టం వస్తే ఏం చేస్తావ్? అంటూ నిరాశపరచాలని చూశారు. అయినా ధైర్యం చేశా.. అలా 2023లో అనోరాపేరుతో ఓ శారీ బ్రాండ్ని ప్రారంభించా..' అంటూ తన వ్యాపార ప్రయాణం ప్రారంభమైన తీరు గురించి చెబుతోంది రాధిక.

### లైట్వెయిట్ శారీస్.. మా ప్రత్యేకత!

సాధారణంగా వ్యాపారమంటేనే సవాళ్లతో కూడుకున్నది. పైగా నష్టాలొచ్చినా నిలదొక్కుకునే ధైర్యం ఉండాలి. ఈ ధైర్యంతోనే తన శారీ లేబుల్ని ప్రారంభించిన రాధిక మొదట్లో పలు ఒడిదొడుకుల్నీ ఎదుర్కొంది. అయినా అక్కడే ఆగిపోకుండా.. పట్టుదలతో ముందుకు సాగిందామె.'ఎందుకో తెలియదు కానీ.. మహిళలు వ్యాపార రంగంలో రాణించలేరన్న అభిప్రాయమే ఈ సమాజంలో ఎక్కువగా ఉంది. ఇలా ఎదుటివారి మాటలు విన్నప్పుడు మొదట్లో నా శక్తిసామర్థ్యాలపై నాకే సందేహం కలిగింది. అసలు నేను సరైన దారిలోనే వెళ్తున్నానా? నా చీరలు ఈతరం అమ్మాయిలకు/మహిళలకు నచ్చుతాయా? అనిపించేది. అయితే వాళ్ల అభిరుచులేంటో తెలుసుకొని చీరలు రూపొందించడం ప్రారంభించాక.. ఈ అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. క్రమంగా నా బ్రాండ్కు ఆదరణ పెరిగింది. ఈ తరం మహిళలు ఆయా ప్రత్యేక సందర్భాల్లో ధరించేలా విభిన్న చీరలు రూపొందిస్తున్నా. పండగలు, పెళ్లిళ్లు, పెళ్లి వేడుకలు, ఆఫీస్ పార్టీలు, నైట్పార్టీస్.. ఇలా విభిన్న అకేషన్స్ కోసం సంప్రదాయ, మోడ్రన్ శారీస్ డిజైన్ చేస్తున్నాం. అలాగే టై అండ్ డై, హ్యాండ్ ప్రింటెడ్, ఎంబ్రాయిడరీ, ప్రింటెడ్ తరహా చీరలు కూడా మా వద్ద లభిస్తున్నాయి. చీరకట్టుతోనూ ఈ తరం మహిళలకు సౌకర్యాన్ని అందించడమే మా లేబుల్ ప్రత్యేకత! అందుకే మా దగ్గర రూపొందించే లైట్ వెయిట్ శారీస్ని ఎక్కువమంది మహిళలు ఇష్టపడుతున్నారు..' అంటూ తన వ్యాపారం గురించి చెబుతోంది రాధిక. ఎన్ని సవాళ్లు ఎదురైనా నచ్చిన పని చేయడంలో సొంతమయ్యే సంతృప్తి అత్యధిక జీతం అందుకునేటప్పుడూ కలగదని చెబుతోన్న ఈ యంగ్ ఆంత్రప్రెన్యూర్.. తమ అభిరుచులకు తగినట్లుగా కెరీర్ని ఎంచుకున్నప్పుడే రాణించగలం అని చెబుతోంది.

## ఆర్యవైశ్యులు అని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి




కోదాడ జూన్ 15 (సాక్ష్యం ) ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. ఆదివారం స్థానిక గుడు గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తం తోపాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటి ఆడబిడ్డగా తనను ఆదరిస్తున్నారన్నారు. ఆర్యవైశ్య సేవ స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శమని కొనియాడారు. అనంతరం నూతన అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తో పాటు కార్య వర్గానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మహిళా విభాగంలో ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, కోశాధికారిగా వెంకటలక్ష్మి తోపాటు కార్యవర్గాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ కక్కిరిని శ్రీనివాస్ మీడియా విభాగ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు ఎన్నారై విభాగం చైర్మన్ ఇరుకుల చెన్నకేశవరావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు లచే ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి అశోక్, ప్రధాన కార్యదర్శిగా చల్ల అశోక్, కోశాధికారిగా స్వామి గణేష్ , ఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్ చంద్ర, ఇమ్మడి అనంత చక్రవర్తి, భరత్ ,సాయి, ప్రవీణ్ లచే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు మాశెట్టి అనంత రాములు, రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పాల్గొన్నారు.

## కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వైద్య సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే పద్మావతి




కోదాడ జూన్ 15 (సాక్ష్యం) కత్రం చారిటబుల్ ఫౌండేషన్ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కత్రం శ్రీకాంత్ రెడ్డి అభిజ్ఞ రెడ్డి దంపతుల కుమారుడు శివ్ కార్తికేయ రెడ్డి తొలి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కథం ఆరోగ్య సేవ వాహన ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అయితే పేదలకు మరింత మేలు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని కోదాడ, అనంతగిరి, చిలుకూరు, నడిగూడెం మండలాల్లో లోని గ్రామాలకు ఈ వాహనం ద్వారా ఉచితంగా వైద్య సేవలు మందులు అందిస్తున్నట్టు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు కోదాడ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అనంతగిరి మండలం మాజీ ఎంపీపీ చందూరు వెంకటేశ్వరరావు మాజీ సర్పంచులు ఎర్నేని బాబు పార సీతయ్య సత్యబాబు కత్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి అభిజ్ఞ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఉమా శ్రీనివాస్ ఆర్డీఓ సూర్యనారాయణ ఏమి ఓ సలీం షరీఫ్ మడియాల భరత్ రెడ్డి మడియాల సత్యనారాయణ రెడ్డి కత్రం కిరణ్ రెడ్డి మోహన్ రెడ్డి బాబుజి రెడ్డి కత్రం సీతారామిరెడ్డి పాల్గొన్నారు

## మంత్రి ఉత్తమ్ పై అనుచిత వ్యాఖ్యలు తగదు

కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ



కోదాడ జూన్ 15 (సాక్ష్యం) నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదనిఉమ్మడి నల్గొండ జిల్లా తెలంగాణ మలిదశ ఉద్యమం కారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై మీడియా సమావేశంలో మాట్లాడిన హరీష్ రావు తన స్థాయికి తగ్గట్టుగా మాట్లాడకుండా ఇష్టం వచ్చినట్లుగా మంత్రి ఉత్తంపై మాట్లాడడం సరికాదన్నారు. ఇదే విషయమై ఆదివారం హరీష్ రావు వ్యాఖ్యలను ఖండించారు. ఏపీ జలదోపిడికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంటే... రాష్ట్రానికి జరుగుతున్న నష్టం పై విపక్ష పార్టీలైన బిజెపి టిఆర్ఎస్ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే మీ వాక్యాలను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## బిజెపి పాలనపై జగదేవపూర్‌లో రచ్చబండ కార్యక్రమం



జగదేవపూర్. జూన్ 15 (సాక్ష్యం ) మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన గురించి ప్రజలకు వివరించే రచ్చబండ కార్యక్రమం జగదేవపూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన గురించి ప్రజలకు వివరించే రచ్చబండ కార్యక్రమం జగదేవపూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చ గీతా సెల్ రాష్ట్ర కో కన్వీనర్, సిద్దిపేట జిల్లా ఓబీసీ ఇంచార్జ్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్,సిద్దిపేట జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ద్వారానే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమని భారత దేశం బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచ దేశాల సరసన నిలిచే విధంగా కృషి చేస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం బిజెపి శ్రేణులు కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు బీమరి గణేష్, కరుణాకర్ రెడ్డి ,వెంకటేశం, దేవేందర్ రెడ్డి,పర్వతాలు, బత్తుల వెంకటేష్ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో అప్పుల తిప్పలు, అమలుకాని వడ్డీ నియంత్రణ చట్టం

– గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత



రామారెడ్డి జూన్ 15 (సాక్ష్యం) ఆరుగాలం కష్టించిన రైతులు,ప్రత్యేకించి సన్న, చిన్నకారు రైతులకు పండించిన పంటకు గిట్టుబాట ధర లేకపోగా సరైన ఆదరణ లభించడం లేదనేది సుస్పష్టమైన విషయం. పంటకోసం తెచ్చిన అప్పు కిచ్చేందుకు రైతులు నరకయాతన పడుతున్నారు. వడ్డీకి వడ్డీ వసూలు చేసుకుంటూ దళారులు మోసానికి పాల్పడుతుండటంతో అన్నదాతల కుటుంబాలు చిన్నాభిన్న మవుతున్నాయి. ఏడాదికి ఒకే పంట పండించే ఏజెన్సీ ప్రాంతాలలో అప్పు చేయని చిన్న, సన్నకారు రైతు కుటుంబమే కన్పించదు. పంట పండితేనే వారి అప్పు తీరేది. ఇక వరుణుడు కరుణించకపోతే దిగుబడి అనుమానమే. దీంతో ఆదివాసీ రైతులు దళారుల వలలో చిక్కుకొని మోసపోతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. వారు నిత్యకూలీలుగా మారడం సర్వసాధారణం అయిపోయింది. ప్రభుత్వపరంగా బ్యాంకులిచ్చే రుణాలు రైతులకు భరోసా కల్పించడం లేదు. వానాకాలం (ఖరీఫ్ పంటకు) షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షపాతం సగటుగా ఉంటున్నప్పటికీ, పెద్ద చెరువులు, లిఫ్ట్ ఇరిగేషన్, బోర్లు, బావులు లేక, కరెంటు కనికరించక ఏడాదికి ఒకే పంటతో సరిపుచ్చుకుంటున్నారు. అనేక ఏజెన్సీ ప్రాంతాల్లో యాసంగి అనే కన్పించదు. మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో కాకతీయులు నిర్మించిన మాకాల సరస్సు, బయ్యారం పెద్ద చెరువు ఉన్నాయి. ఏజెన్సీ అడవుల నుండి పాకాలలో చేరే వాన నీరు ఆయకట్టు కింద 28,512 ఎకరాల సాగుకు, అదీ గిరిజనేతర రైతులకే తోడ్పడుతుంది. తప్ప ఒక్క ఆదివాసీ రైతుకు ఉపయోగపడటం లేదు.

**వడ్డీ వ్యాపారుల ఆగడాలు...!**

ఏటా ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వడ్డీ వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుండి ఏజెన్సీ ఏరియాకి వస్తుంటారు. స్థానిక వ్యాపారులతో పాటు వీరు కూడా విత్తనాలు, పెట్టుబడి ఇస్తామంటూ మాయమాటలు చెబుతారు. బ్యాంకు రుణం దొరకని రైతులు తప్పనిసరి పరిస్థితిలో వీరి నుండి విత్తనాలు, ఎరువులు, అప్పు తీసుకుంటారు. పంట చేతికొచ్చే వరకు అంతా వడ్డీ వ్యాపారి కనుసన్నలలోనే సాగు పనులు నడుస్తాయి. వ్యాపారులు 10 నుంచి 15 శాతం వడ్డీ వసూలు చేస్తారు. అమ్మకాలు సైతం వారి చేతులలో ఉండాల్సిందే. దళారులను వెంట పెట్టుకొని కొందరు తక్కువ ధరకే రైతుల పంటను కల్లాల వద్దే కాంటాలు పెట్టి కొనుగోలు చేయించి తమ పైకం తీసుకుంటారు. ఒకవేళ అప్పు చెల్లించే స్తోమత లేని రైతులు నుంచి వారి కాడెద్లను సైతం కబేళాలకు తరలించడం, వాహనాలను, వస్తువులను స్వాధీనపర్చుకోవడం ఆనవాయితీగా మారింది. రైతులు తమవద్ద రుణాలు తీసుకోవాలనే షరతు విధించి, సుమారు 20 శాతం పంట డబ్బులను బయానా (అడ్వాన్స్) గా పొందడమే గాక, వాటికి వడ్డీ చెల్లించకపోవడం కొసమెరుపు మోసం. ఇలా తిండి గింజల కోసం ఆరుగాలం కష్టించే రైతులు ప్రత్యామ్నాయంగా పత్తి తదితర వాణిజ్య పంటలు పండించినా వారి ఆశలు నెరవేరకపోగా ఆత్మహత్యలే శరణ్యమవుతున్నాయి. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ ప్రాంతాల ఆదివాసీ రైతులకు చాలామందికి అటవీ హక్కు పత్రాలు ఇవ్వక పోవడంతో బ్యాంకు రుణాలు అందటంలేదు. 2016లో గిట్టుబాటు ధర లభించని ఒక కుటుంబం (ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని కుంటగూడ గ్రామం) వడ్డీ వ్యాపారికి రూ.60 వేల విలువైన ఎడ్లను అమ్మివేసి, తమ పిల్లలను చదువు మాన్పించి, కూలి పనులకు కుదిరింది. వడ్డీ వ్యాపారులకు భయపడి కొందరు రాత్రివేళ ఇళ్ళు చేరడం, లేదా గూడేలు వదిలి పోవడం జరుగుతోంది. ఇక రోజువారీ గిరిగిరి వ్యాపారం వర్ణించలేనిది. కొందరు వడ్డీవ్యాపారులు గిరిజనులను నమ్మించి 5 నుంచి 10 శాతం వడ్డీతో అప్పులిచ్చి నెలనెలా బెదిరించి వసూలు చేస్తున్నారు. రుణదారుని నిరూపణ కోసం బ్యాంకు చెక్కులు, ఏ టి ఎం కార్డులు తీసుకొని దగ్గర పెట్టుకుంటున్నారు. ఉద్యోగస్తులైనప్పటికీ వడ్డీ ఆలస్యమైతే చక్రవడ్డీ లెక్కగడుతున్నారు. నెల మొదటి తేదీన రుణదారునికి జీతం లెక్కపెట్టి ఇస్తూ ఏ టి ఎం మాత్రం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు.

**అమలు కాని 1960 చట్టం...!**

గిరిజనుల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని, వడ్డీ వ్యాపారస్థులు చేస్తున్న మోసాలు అరికట్టేందుకు ప్రభుత్వం ఏజెన్సీలో వడ్డీ వ్యాపార నిబంధన చట్టం – 1960ను రూపొందించింది. దీని ప్రకారం నాము, సిరి నాము (నాము అంటే బస్తాకు రెండు బస్తాలు, సిరినాము అంటే బస్తాకు బస్తున్నర) పేరుతో పంటల మీద వడ్డీకి అప్పులు, బంగారు ఆభరణాలు, వస్తువులు తదితర తాకట్టు పెట్టుకుని అప్పులు ఇవ్వడం నిషేధించబడింది. ఈ చట్టం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 5,948 షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతాలన్నింటికీ వర్తిస్తుంది. లైసెన్సు పొందకుండా రుణాలు ఇవ్వరాదు. అనుమతి లేకఉండా వ్యాపారం చేస్తే ఏడాది జైలు శిక్ష లేదా రూ.1000 వరకు జరిమానా లేదా రెండూ విధిస్తారు. రుణ గ్రహీతల నుండి వడ్డీ వసూలు చేసే సమయంలో వారిని నిర్బంధాన్ని గురిచేసినా, బెదిరించినా లేదా ఆస్తులకు ఆటంకం కలిగించినా శిక్ష, జరిమానా లేదా రెండూ ఉంటాయి. నిబంధనలకు ఇచ్చిన వారు కోర్టుకు వెళ్లి తిరిగి వసూలు చేసుకునేందుకు వీలుండదు. లైసెన్స్ పొంది రుణాలు ఇచ్చేవారు ఖచ్చితంగా రాతపూర్వక ఒప్పందం చేసుకోవాలి సాక్షుల సంతకాలు ఉండాలి. మొదటి సాక్షిగా సర్పంచ్ సంతకం తప్పనిసరి. లేకవాస కేసును కోర్టులు విచారణకు స్వీకరించవు. వ్యాపారులు రుణ వివరాలతో కూడిన రిజిస్టరు నిర్వహించాలి. కానీ, ఇవేవీ సక్రమంగా అమలు కావటం లేదు.

**రుణాలు మంజూరు చేయాలి...!**

ఏజెన్సీలోని పేద గిరిజన రైతులకు సకాలంలో బ్యాంకు రుణాలు అందకపోవడంతోనే వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగడం తప్పా గత్యంతరం లేదు. దీంతో దళారుల ప్రవేశం కూడా కాకతాళీయంగా మారింది. దీనికి తోడు అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై అధికారుల నియంత్రణ చర్యలు లేవు. సాంప్రదాయక అటవీ హక్కుల చట్టం – 2005 ప్రకారం తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు అటవీ హక్కు పత్రాల పంపిణీ చేసింది. ఆదివాసీ ప్రాంతాల్లో వారసత్వంగా సాగుచేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు అందడం లేదు. ఇచ్చిన పత్రాలకు రుణాలు ఇవ్వడం లేదు. మిషన్ కాకతీయ వల్ల సాగు విస్తీర్ణం 51 శాతం పెరిగింది. పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు సాయం వల్ల కొంత మేలు జరుగుతోంది. అకాల వైపరీత్యాల వల్ల జరిగే పంట నష్టాన్ని అరికట్టేందుకు రైతులకు తగిన నష్టపరిహారం, రుణమాఫీ అమలు చేయాలి. త్వరలో రైతులందరికీ పెట్టుబడిగా ఇవ్వబోయే ముందస్తు సాయం, రుణాలు సకాలంలో అందించి ఏజెన్సీ ప్రాంత అన్నదాతలను ఆదుకోవాలి. ప్రభుత్వం శూన్య ఆధారిత వడ్డీతో రుణాలు అమలు చేస్తే ఏజెన్సీ రైతులకు మేలు జరుగుతుంది. అలాగే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వడ్డీ వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలి.

## చిరంజీవి జన్మదిన వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ జూన్ 15 (సాక్ష్యం ) కళా ప్రపూర్ణ,పద్మ విభూషణ్, డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి గారి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరిగే సామాజిక సేవ కార్యక్రమాల బ్రోచర్లను ఈరోజు చిరంజీవి యువత సూర్యపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించబడినది. అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్, సూర్యాపేట జిల్లా చిరంజీవి యువత నాయకులు ఓరుగంటి పాండు, అబ్బీమల్ల. రవి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– డాక్టర్ శ్రీనివాస్



పెద్ద శంకరంపేట్ జూన్ 15 (సాక్ష్యం ) పెద్ద శంకరంపేట మండల ప్రజలు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్న సమయంలో ప్రజలు భయాందోళన కు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాచి చల్లార్చిన నిరు తాగాలని చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మాస్కులు ధరించడం తప్పనిసరి అని తెలిపారు. పిల్లలతోపాటు పెద్దవారికి సీజనల్ వ్యాధులు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయి జ్వరం విరోచనాలు లాంటి లక్షణాలు కనిపిస్తాయి.. అయితే ఈ ఫ్లూ తో పాటు వైరస్ హెపటైటిస్ వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని హెపటైటిస్ వచ్చిన సమయంలో పిల్లల్లో కొన్ని లక్షణాలు కనిపిస్తాయని అన్నారు.. వాటిని బట్టి గుర్తించి వెంటనే అప్రమత్తం అయి వైద్యులను సంప్రదించాలని తెలిపారు.. వర్షాకాలంలో ఎక్కువగా ఫ్లూ సోకుతుంది జలుబు జ్వరం దగ్గు ఇలాంటి సమస్యలు ఎన్నో వస్తాయి. కొన్నిసార్లు ఇవే ప్రాణాంతకంగా మారుతాయి. ఎండల నుంచి కాస్త రిలీఫ్ వచ్చిందనుకున్న పిల్లలకు ఫ్లూ సోకి చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది ముఖ్యంగా వైరల్ హెపటైటిస్ గ్యాస్ట్రో ఎంటరైటిస్ ఎక్కువగా సోకుతున్నాయి.. నీళ్ల ఆహారం ద్వారా ఇవి చాలా వేగంగా వ్యాప్తి చెందుతాయి కలుషితమైన నీళ్లు తీసుకున్నప్పుడు ఇలాంటి ఇబ్బందులు గురికావాల్సి వస్తుంది.. ప్రజలు తీసుకునే ఆహారంలో శుభ్రత పాటించడంతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడానికి ప్రాధాన్యతనివ్వాలి అని తెలిపారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

– 22 ఏళ్ల తర్వాత ఘనమైన వసంతోత్సవం

– నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో పల్లికొండ గ్రామంలో

ఘనంగా (2002–2003) పదోవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బాల్కొండ ఆర్ సి జూన్ 15 (సాక్ష్యం ) భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (2002–2003)పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం చదువుకున్న పాఠశాలలో వేదిక చేసుకొని 22 ఏళ్ల తర్వాత కుటుంబ సభ్యుల తోసహా ఆత్మీయంగా కలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తదనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్యను బోధించిన ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు,ఉపాధ్యాయులు రాజేందర్, బాలరాజ్, ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభాకర్, శంకర్, సదానందం, గట్టు ఈశ్వర్, కృష్ణ, శ్రీనివాస్, శేఖర్, గంగాధర్ పీఈటి లకు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ. 22 సంవత్సరాలు తర్వాత కూడా మమ్మల్ని మర్చిపోకుండా గుర్తుంచు కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సమాజంలో ఎప్పటికీ విద్యను బోధించిన ఉపాధ్యాయులను మరవకుండా ఇలాగే గుర్తుంచుకోవాలని అన్నారు. గురు శిష్య బంధం కుటుంబ బంధం కన్నా మహోన్నమైనది అన్నారు. విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగి సాహిత్య, సాంస్కృతిక, సాంఘిక, రాజకీయ,గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తూ,వ్యాపారం, సామాజిక సేవ,సకల రంగాలలో సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగులుగా రాణించి, కష్టాల్లో ఆపద్బాం ధవులుగా నిలవాలని కాంక్షించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసి బాల సంస్కృతి లో గుర్తు చేసుకున్నారు. సాయంత్రం వరకు కలిసిమెలిసి డ్యాన్స్ చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ అజారుద్దీన్, దేవన్ పల్లి సుమన్,గోలి శ్రీకాంత్, సదా,ప్రతాప్, కేటీష్ణ,సురేష్, శివనంద్, నరేష్, గంగ ప్రసాద్, సంతోష్,రాజేశ్వర్, ప్రమోద్, గణేష్ జనార్ధన్,గంగ ప్రసాద్, రజిత, స్వప్న సునీత, గంగజామున, గంగ శారదా, విద్యార్థినిలు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

పాలకుర్తి, జూన్ 15, ( సాక్ష్యం న్యూస్):– మండలంలోని విస్నూర్ గ్రామానికి చెందిన బాలగాని కుమార్ గౌడ్ వృత్తి రీత్యా గీత కార్మికుడు, రోజు వారి వృత్తి లో భాగంగా తాటి చెట్టు పైకి ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి, గ్రామస్తులు గాయపడిన కుమార్ ను స్థానిక దవాఖానా కి తరలించగా వైద్యులు పరీక్షించి ప్రథమ చికిత్స అందించి, వెన్ను పూస విరిగిందని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. గాయపడిన కుమార్ గౌడ్ ను గౌడజన హక్కుల పోరాట సమితి సభ్యులు పరామర్శించారు. గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ కుమార్ గౌడు కు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కుమార్ గౌడ్ ను పరామర్శించిన వారిలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగాని యాకయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శిలు గిరగాని సమ్మయ్య గౌడ్,కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, పొడి శెట్టి వెంకన్న గౌడ్, బాలగాని సత్తయ్య గౌడ్,మాటూరి యాకయ్య గౌడ్, గూడ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కల్నల్ సంతోష్ బాబు వర్ధంతి



కోదాడ జూన్ 15 (సాక్ష్యం) .సూర్యా పేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సభ ఆధ్వర్యంలో పట్టణంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆదివారం నిర్వహించిన కల్నల్ సంతోష్ బాబు 5 వ వర్ధంతి వేడుకల్లో జిల్లా ఆర్యవైశ్య మహిళా సభ అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి, శ్రీధర్, వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,ఆర్యవైశ్య నాయకులు చల్లా ప్రకాష్, యాద సుధాకర్ వాసవి క్లబ్ అధికారులు జగిని ప్రసాద్, వంగవీటి లోకేష్, వంగవీటి నాగరాజు,పద్మ, పలువురు ఆర్యవైశ్య, ఐ వి ఓ, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది



**శేరిలింగంపల్లి సాక్ష్యం ప్రతినిధి :** సిపిఎం పార్టీ నిరంతరం పేద ప్రజల కోసం పనిచేసే పార్టీ అని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. శేరిలింగంపల్లి, గండిపేట్ మండలాల ముఖ్య కార్యకర్తల శిక్షణ తరగతులు గచ్చిబౌలి సుందర విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. నిరంతరం పేదల కష్టాలపై పోరాటం నిర్వహిస్తూ పాలకపక్ష ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించే పార్టీ సిపిఎం మాత్రమే అని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా పరిపాల ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం కేవలం ప్రజల మధ్య యువజన తీసుకొస్తూ తన పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. రోజురోజుకీ నిత్యవసరంగా పెరిగిపోతున్నాయని ప్రజలకు జీవన ప్రమాణాలు మాత్రం పెరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేసిన నాయకులను దేశద్రోహులనే ముద్రవేస్తూ అనేక నాయకులను జైలకు పంపారని గుర్తు చేశారు. కార్మికులను పూర్తిగా వారి హక్కులను కదరాశి విధంగా లేబర్ కోడి బిళ్ళను తీసుకొచ్చి కనీస వేతనాలు అమలు కార్మిక సంఘం పెట్టుకునే హక్కులను చాలా రాస్తుందని తెలిపారు. భవిష్యత్తు సిపిఎం కార్యకర్తలు రాజకీయ చైతన్యం పెంపొందించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తే దానిపై కఠినమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, జగదీష్, జిల్లా నాయకులు శోభన్, మాణిక్యం, ప్రవీణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో
## ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో సంస్థాగత ప్రసవాలను పెంచేందుకు వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.**



**మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్) 15జూన్** ఆదివారం మెదక్ జిల్లా కలెక్టర్ కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. దవాఖానలో సిబ్బంది స్టాక్ రిజిస్టర్, మందులు నిల్వల రిజిస్టర్, ఓ.పి రిజిస్టర్ను పరిశీలించి. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సంస్థాగత, సాధారణ ప్రసవాలు , ఆరోగ్య మహిళా కార్యక్రమం,గురించి ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖచ్చితంగా డెలివరీల సంఖ్యను పెంచాలన్నారు. రిస్క్ ఉన్న కేసులను జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి లకు పంపాలని చెప్పారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనుమానిత క్యాన్సర్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వారిని జిల్లా ఆసుపత్రి కి రిఫరల్ చేస్తూ ఖచ్చితంగా పరీక్షలు చేసుకునేలా మానిటర్ చేయాలన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో చేపట్టాలన్నారు. జ్వర బాధితులకు టెస్ట్ ల సంఖ్యను పెంచాలన్నారు. డెంగ్యూ , మలేరియా, టైఫాయిడ్ కేసుల ను పూర్తిగా అరికట్టేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. హై రిస్క్ ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు డ్రైడేను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు ప్రధానంగా నీటి నిల్వ లేకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తార్నాక డివిజన్ టిడిపి అధ్యక్షులు
## గండికోట విజయకుమార్ జన్మదిన వేడుకలు
- ఓయూ ఇన్స్ పెక్టర్ అప్పల నాయడు, సినీ నటుడు శివాజీ రాజా





**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 15...** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, తార్నాక డివిజన్ టిడిపి అధ్యక్షుడు గండికోట విజయకుమార్ జన్మదినం సందర్భంగా ఆదివారం మాణికేశ్వరి నగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇన్స్ పెక్టర్ ఎం.అప్పల నాయుడు సినీ నటులు శివాజీ రాజా, టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా, బీఆర్ఎస్ గ్రేటర్ యూత్ వింగ్ అధ్యక్షులు ఆలకుంట హరి, ముఖ్యఅతిథిలుగా హాజరై, సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టిన విజయకుమార్ ను అభినందించి , పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి నుంచి వచ్చిన వైద్యులు 200 మంది పేద ప్రజలకు పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు.

## మరిపెడలో ప్రతి మెడికల్ షాపు లైసెన్స్‌తోనే



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 15 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లామరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఔషధ దుకాణాలన్నీ నియమబద్ధంగా, నిబంధనలకు లోబడే నడుస్తున్నాయని మరిపెడ మెడికల్ అసోసియేషన్ స్థానిక రామాలయం ఆలయంలో జరిగిన సమావేశంలో స్పష్టం చేశారు. చట్టం కళ్ళు గప్పి ఏ వ్యాపారం సాగదు అన్నట్లుగా, మరిపెడలో లైసెన్సు లేని దుకాణాలు ఏవీ లేవని, ప్రతి షాపు కూడా అర్హత కలిగిన ఫార్మసిస్ట్, భాగస్వామి-యజమాని పర్యవేక్షణలో కొనసాగుతోందని వెల్లడించారు. ఈ దుకాణాలలో ఎటువంటి నిషేధిత ఔషధాల విక్రయాలు జరగడం లేదని, అలాగే ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎవరికీ మందులు ఇవ్వడం లేదని తెలిపారు. జనరిక్ మందులను నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయించడం లేదని కూడా ఆయన ధ్రువీకరించారు. ప్రతినెలా డ్రగ్ ఇన్స్పెక్టర్లు ప్రతి దుకాణాన్ని తనిఖీ చేస్తూ, ఏమైనా లోపాలు లేదా సరైన పత్రాలు లేనట్లయితే వారికి నోటీసులు జారీ చేసి, అవసరమైతే సస్పెండ్ చేస్తున్నారని ఆయన వివరించారు. గత సంవత్సర కాలంగా మరిపెడ మండలంలో పదుల సంఖ్యలో ఔషధ తనిఖీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా గత 15 రోజుల క్రితం కూడా మరిపెడలో ఐదు దుకాణాలను తనిఖీ చేసి, అన్ని దుకాణాలకు లైసెన్సులు ఉన్నాయని, డ్రగ్ కంట్రోల్ నిబంధనల ప్రకారమే ఔషధాలు విక్రయిస్తున్నారని నిర్ధారించారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మరిపెడ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు
- యలమంచి ఉదయ్ కిరణ్



**శేరిలింగంపల్లి(సాక్ష్యం) ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు యలమంచి ఉదయ్ కిరణ్ తన బృంద సభ్యులతో కలిసి ప్రజాభవన్‌లో గౌరవంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు. ప్రజా సంక్షేమ పట్ల భట్టి చూపుతున్న నిబద్ధత, శ్రమ, వినమ్రత ప్రజల్లో ఎంతో ప్రేరణనిస్తుందనీ భట్టి విక్రమార్క ప్రజల పట్ల అపారమైన మమకారంతో, నిబద్ధతతో పనిచేస్తున్నారు. ఆయన్నిలా ప్రజల అభివృద్ధికి పాటుపడే నాయకుడిగా చూడటం గర్వకారణం. ఆయనకు ఆయురారోగ్యాలతో పాటు మరిన్ని విజయాలు కలగాలని మనసారా కోరుకుంటున్నామని పేర్కొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శరత్,కృష్ణ,వంశీ,నాగచారి,నాగ సాయి, దిలీప్,గోపీ,రాజు. పాల్గొన్నారు.

### మల్లాపూర్ బ్యాంక్ కాలనీ
## నూతన అధ్యక్షుడిగా జె రవికుమార్





**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 15...** మల్లాపూర్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. నూతన అధ్యక్షుడిగా జె.రవి కుమార్ యాదవ్ , ప్రధాన కార్యదర్శిగా ఎన్. కనకయ్య, కోశాధికారిగా గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వి.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం రాజేందర్ రెడ్డి, కె.బ్రహ్మయ్య , కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి సుధాకర్ గౌడ్, బి హరి, సంయుక్త కార్యదర్శులుగా ఎం బాబు విజయకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన్మదిన
## వేడుకలకు హాజరైన ఎల్ఎల్‌బి శ్రీనివాస్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 15..** డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్ఎల్బీ శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా ప్రగతి భవన్ లోని ఆయన నివాసానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క కు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### విమాన ప్రమాద మృతుల
## కొరకు ప్రత్యేక ప్రార్థనలు, నివాళులు





**కోదాడ జూన్ 15 (సాక్ష్యం )** స్థానిక నయ నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఆరాధనలో పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ఫ్లైట్ యాక్సిడెంట్ మృతులకు ఘన నివాళు లర్పించారు. దేవుడు వారి ఆత్మకు శాంతి కలిగించాలని వారి కుటుంబాలకు ఆదరణ ఓదార్పు దయచేయాలని ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు ఇటువంటి ప్రమాదాలు పునరావత్యం కాకుండా ఉండాలని దేవునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి
- నిజామాబాద్ సిపి సాయి చైతన్య






**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్(15):** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చనని నిజాంబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. ఆదివారంఎమ్మెస్సార్ చారిటబుల్ ట్రస్ట్ఆద్వర్యంలోపది,ఇంటర్మీడియట్ తరగతుల్లో అత్యుత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులకు నగరంలోని బసవ గార్డెన్ లో నిర్వహించిన విద్యార్థుల ప్రతిభ పురస్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తెలంగాణ లోని 11 జిల్లాల నుంచి వచ్చిన రెండు వందల మంది విద్యార్థినీ, విద్యార్థులకు పదివేల రూపాయల చొప్పున ఎమ్మెస్సార్ సహాయత చెక్కులు పంపిణీ చేశారు. జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధనకు కష్టపడి ముందుకు సాగితేఫలితందక్కుతుందన్నారు. ఆర్థిక స్థితిగతుల మీద కాకుండా కష్టపడి చదివినందున ఈ రోజు ఎమ్మెస్సార్ ట్రస్టుపదివేల రూపాయల చొప్పున అందజేసిన చెక్కులకుతాముఅర్హులమయ్యామనే విషయాన్ని విద్యార్థులు గుర్తెరగాలని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం పై తరగతులకు వెళ్తున్న విద్యార్థులు కొత్త పరిచయాలను పెంచుకొని తమ ఉన్నతి కోసం వాడుకోవాలని సూచించారు. చెడు పరిచయాలకు దూరంగా ఉండాలని, కొత్త పరిచయాల క్రమంలో మత్తుపదార్థాలకు అలవాటు పడవద్దన్నారు. వ్యక్తిత్వ వికాసం కోసం కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఎం.సాంబశివారెడ్డి, డైరెక్టర్లు ధనుష్ రెడ్డి,జి.రాజిరెడ్డి, డాక్టర్ అబ్బాపూర్ రవి,వడ్డె శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన బాధితుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూన్ 15:** ఆర్మూర్ పట్టణంలోని శ్రీరామ హాస్పిటల్ లో మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన ఒక వర్గం వారు దాడి చెయ్యగా తీవ్రంగా గాయాల పాలైన రొయ్యల సురేష్ ను ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పరామర్శించారు. దాడి జరిగిన ఘటనను బాధితుడుని, వారి కుటుంబ సభ్యులను వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం మోర్తాడ్ ఎస్సైతో చరవాణిలో మాట్లాడారు. ఒక వర్గం వారు 40 మంది దాడి చేస్తే,కేవలం ఆరుగురిపై నామమాత్రపు కేసులు పెట్టడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.సురేష్ కు మద్దతుగా గ్రామస్తులు ర్యాలీ తీస్తామంటే కేసులు పెడతానని బెదిరించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పోలీసులు ప్రవర్తిస్తున్నారని మండి పడ్డారు,ఈ ఘటనపై డిజిపికి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ సీనియర్ నాయకులు కంచెట్టి గంగాధర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, మాజీ పట్టణ అధ్యక్షుడు ధ్యగ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
## జన్మదిన సందర్భంగా లాలాపేటలో రక్తదాన శిబిరం





**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 15...** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా లాలపేట్ ప్రొ. జయశంకర్ స్టేడియం వద్ద బీజేపీ డివిజన్ అధ్యక్షులు,బండారి ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి మహంకాళి అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి, అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, మద్దర్ల శామ్ సుందర్, డివిజన్ లో సీనియర్ నాయకులు వేణు యాదవ్, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, భిక్షపతి యాదవ్, ఎద్దు సుబ్బ రావు, ప్రకాష్ గౌడ్, వీరన్న, శ్రీనివాస్ చారి, రామకృష్ణ చారి, సుక్క గణేష్ ముదిరాజ్, ఘర్ష మోహన్, ఆకుల శ్రీనివాస్, రాము వర్మ, కరుణాకర్, భాను, జమ్మికుంట వేణు, కృష్ణ ముదిరాజ్, కృష్ణ మూర్తి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, సత్యవతి, అనూష, సరోజ, శాంతి డివిజన్ కమిటీ సభ్యులు ప్రమోద్, బండారి శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, క్రాంతి, నేతికర్ మహేష్, గణేష్, గోపి, శ్రీ కృష్ణ, హేమంత్, అంజి కార్యకర్తలు, ప్రతిభ బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు గ్రంథాల సారాంశం ఒక్కటే
ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు

కూచిపూడి గ్రామంలో ధర్మ ప్రచారం



**కోదాడ జూన్ 15 (సాక్ష్యం** భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథాల్లోని సారాంశం ఒక్కటేనని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ధర్మప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు జ్ఞానబోధ ద్వారా భగవద్గీత, బైబిల్, ఖురాన్ మత గ్రంథాలు కావని, వీటిని దైవ గ్రంథాలుగా భావించాలని తెలిసిందన్నారు. మతానికి దేవునికి సంబంధం లేదని, మతం ద్వారా దేవుడిని చేరుకోలేమన్నారు. మూడు దైవ గ్రంథాల్లో ఒకే దేవుని జ్ఞానం ఉందన్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత, బైబిల్, ఖురాన్ లకు వివరణ వ్రాసి 101 గ్రంథాల ద్వారా మానవులకు అందుబాటులోకి తేవడం మన అదృష్టమన్నారు. ఎవరైనా త్రైత సిద్ధాంత గ్రంథాలు చదివి తెలుసుకోవచ్చన్నారు. ఇంటింటికి తిరిగి గ్రంథాలను పరిచయం చేశారు. ప్రచారంలో వంగాల మహేష్, విజయ, ముత్తవరపు శైలజ, జాస్తి శివరామకృష్ణ, సైదా, నిజాం, నర్సింహారావు పాల్గొన్నారు.



# భారత్ కు ఇంగ్లాండ్ గడ్డ మీద సిరీస్ కీలకం

## ఇంగ్లాండ్‌లో భారత్ విజయాలు తక్కువే
## కొత్త నాయకత్వం, కొత్త ఆటగాళ్లకు పరీక్ష

భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. ఇండియా %ఏ%, సీనియర్ జట్టు మధ్య అనధికారిక టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. జూన్ 20న ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ఇవి సన్నాహక మ్యాచ్‌లు. రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిట్కటర్మెంట్ ప్రకటించాక మొదటిసారిగా, శుభ్‌మన్ గిల్ టెస్ట్ జట్టుకు సారథిగా వ్యవహరించనున్నాడు. దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ ఫార్మాట్ నుండి రిటైర్ అవ్వడంతో భారత్ జట్టుకు ఇంగ్లాండ్ గడ్డ మీద సిరీస్ కీలకం కానుంది. ఇంగ్లాండ్‌లో భారత్ జట్టు టెస్ట్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఇంగ్లాండ్ గడ్డపై ఆడిన 69 టెస్ట్‌లలో భారత్ 9 గెలిచి, 38 టెస్టుల్లో ఓడిపోయింది, మరో 22 డ్రా చేసుకుంది. 2007లో రాహుల్ ద్రావిడ్ కెప్టెన్సీలో చివరి సిరీస్ విజయం దక్కింది. అప్పటి నుండి, భారత్ 2011, 2014, 2018లలో ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌లలో ఓడిపోయింది. అయితే చివరగా జరిగిన 2021%-%22 సిరీస్ 2%-%2తో డ్రాగా ముగిసింది. 2007 టెస్ట్ సిరీస్ విజయంలో పేసర్ జహీర్ ఖాన్ కీలక పాత్ర పోషించాడు. రెండవ టెస్ట్‌లో 9 వికెట్లు తీసి, భారత్‌కు చారిత్రాత్మక 1-0 సిరీస్ విజయాన్ని జహీర్ అందించాడు. రోహిత్, కోహ్లీతో పాటు ఆర్ అశ్విన్ వంటి అనుభవజ్ఞులు ఇకపై టెస్ట్ జట్టులో



కనిపించరు. ఈ ముగ్గురు మ్యాచ్ విన్నర్లు దూరం కావడంతో జట్టు ప్రదర్శనపై సందేహాలు రేకెత్తుతున్నాయి. యువ ఆటగాళ్లు, అంతగా అనుభవం లేని జట్టుతో పటిష్ఠ ఇంగ్లాండ్ జట్టును ఎలా ఎదుర్కొంటారు అనేది కీలకం. అయితే సుదీర్ఘ ఫార్మాట్ కావడంతో టెస్టుల్లో కొత్త వారికి అవకాశం లభించడం మంచిదే. వారికి విదేశీ గడ్డమీద పరిస్థితిపై కెరీర్ తొలినాళ్లలోనే అవగాహన వస్తుంది. కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించగా, కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ఫామ్‌లో ఉన్న సాయి సుదర్శన్ తొలిసారిగా టెస్ట్ జట్టుకి ఎంపికయ్యారు. అయితే దేశవాళీలో నిలకడగా రాణిస్తున్న కరుణ్ నాయర్ ఏకంగా 8 ఏళ్ల తర్వాత తిరిగి టెస్టు జట్టులోకి వచ్చాడు. టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేసిన ఇద్దరు భారత బ్యాటర్లలో కరుణ్ నాయర్ ఒకడు. వీరేంద్ర సెహ్వాగ్ రెండు పర్యాయాలు ఈ ఫీట్ నమోదు చేశాడు. ల దూకుడైన ఆటతీరుతో కొన్ని ట్రిపుల్ సెంచరీలు చేజార్చుకున్నాడు వీరూ. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ వంటి యువ ఆటగాళ్లతో పాటు కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా లాంటి సీనియర్ ప్లేయర్ల అనుభం జట్టుకు కలిసి రానుంది. ఆస్ట్రేలియా లాంటి విదేశీ గడ్డపై ఎలాంటి బెరుకు లేకుండా బ్యాటింగ్ చేసిన రిషబ్ పంత్ సైతం ఈ సిరీస్‌లో కీలకం కానున్నాడు. ఇంగ్లాండ్‌లో సిరీస్ గెలవడం ఈ యువ జట్టులోని ఆటగాళ్లకు కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అనడంలో సందేహం లేదు. ఐపీఎల్ లో విదేశీ ఆటగాళ్లతో కలిసి ఆడిన అనుభవంతో టెస్టుల్లో రాణించడం కష్టమే. కానీ మెల్లమెల్లగా విదేశీ పిచ్, ఒత్తిడిని ఎదుర్కొని విజయాలు సాధించడం వారికి అలవాటుగా మారుతుందని సెలక్టర్లు, బీసీసీఐ మేనేజ్ మెంట్ భావిస్తోంది.

# జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ విధ్వంసం

**అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ 2025లో జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ తన బ్యాటింగ్ తో విధ్వంసం సృష్టించాడు. 11 సిక్సర్లు కొట్టి జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ తన జట్టుకు 32 పరుగుల తేడాతో విజయాన్ని అందించాడు. దీంతో మరోసారి మెక్‌గుర్క్ గురించి చర్చ మొదలైంది. మేజర్ లీగ్ క్రికెట్ 2025లో మూడో మ్యాచ్ శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ వర్సెస్ లాస్ ఏంజెల్స్ నైట్ రైడర్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేయగా, వారికి మంచి ఆరంభం లభించలేదు, టిమ్ సీఫెర్ట్ కేవలం 5 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత ఫిన్ అలెన్, జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ బాధ్యత తీసుకున్నారు. ఆ ఇద్దరు బ్యాటర్లు పరుగుల వర్షం కురిపించారు.**

గత మ్యాచ్‌లో 151 పరుగులు చేసిన ఫిన్ అలెన్ ఈ మ్యాచ్‌లో కూడా 52 పరుగులు చేశాడు. గత మ్యాచ్‌లో కేవలం 6 పరుగులు చేసిన జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్.. ఈ మ్యాచ్‌లో కేవలం 38 బంతుల్లోనే 88 పరుగులు చేశాడు. ఈ క్రమంలో జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ 11 సిక్సర్లు, 2 ఫోర్లు కూడా కొట్టాడు. ఈ రెండు ఇన్నింగ్స్‌ల ఆధారంగా జట్టు 20 ఓవర్లలో 219 పరుగులు చేసింది. 220 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లాస్ ఏంజెల్స్ నైట్ రైడర్స్ 19.5 ఓవర్లలో 187 పరుగులకే ఆలౌటైంది. ఐపీఎల్ 2025లో జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్‌కు 6 మ్యాచ్‌లలో ఆడే అవకాశం లభించింది. వాటిలో జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ 9.17 సగటుతో కేవలం 55 పరుగులు మాత్రమే చేశాడు. ఇది చాలా నిరాశపరిచింది. ఈ సమయంలో జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ అత్యుత్తమ స్కోరు 38 పరుగులు. మెక్‌గుర్క్ కేవలం 105.77 స్ట్రైక్ రేట్‌తో మాత్రమే పరుగులు చేశాడు. మెక్‌గుర్క్ విఫలం కావడం వల్ల ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయింది. అయితే ఇప్పుడు మేజర్ లీగ్ క్రికెట్‌లో మెక్‌గుర్క్ తన బ్యాటింగ్ మాయాజాలాన్ని చూపించాలనుకుంటున్నాడు. ఐపీఎల్ 2025లో విఫలం కావడంతోనే అతడిని ఆస్ట్రేలియా జట్టు నుంచి కూడా తొలగించారు.





# పొలార్డ్ 618 ఇన్నింగ్స్‌ల్లో 13569 పరుగులు

మేజర్ లీగ్ క్రికెట్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో %ఎంఐ% న్యూయార్క్ తరపున కీరన్ పొలార్డ్ 32 పరుగులు చేసి టీ20 క్రికెట్‌లో విరాట్ కోహ్లీ రికార్డును బ్రేక్ చేశాడు. టీ20 క్రికెట్‌లో (ఐపీఎల్, ఇంటర్నేషనల్ కలిపి) విరాట్ కోహ్లీ 397 ఇన్నింగ్స్‌లు ఆడి 13543 పరుగులు చేశాడు. తాజాగా ఈ మార్క్‌ను పొలార్డ్ అధిగమించాడు. టెక్సాస్ సూపర్ కింగ్స్‌పై ఆడిన 32 పరుగుల ఇన్నింగ్స్‌తో పొలార్డ్ 618 ఇన్నింగ్స్‌ల్లో 13569 పరుగులు సాధించాడు. కాగా అంతర్జాతీయ క్రికెట్‌కు, ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన పొలార్డ్.. మేజర్ లీగ్ క్రికెట్‌లో మాత్రం ఎంఐ న్యూయార్క్ తరపున ఆడుతున్నాడు.ఐపీఎల్ 2025 ఫైనల్లో పొలార్డ్‌ను అధిగమించిన కోహ్లీ టీ20 క్రికెట్‌లో 13,543 పరుగులు సాధించాడు. ఇప్పుడు పొలార్డ్ కోహ్లీని దాటేశాడు. కోహ్లీ కంటే పొలార్డ్ 26 పరుగులు ముందున్నాడు. అయితే టీ20 క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ క్రిస్ గేల్ టాప్ వన్‌లో ఉన్నాడు. ఆ తర్వాత అలెక్స్ హేల్స్, మూడో స్థానంలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ ఉన్నాడు. కాగా షోయబ్ మాలిక్‌ను అధిగమించడానికి పొలార్డ్ కేవలం మూడు పరుగుల దూరంలో ఉన్నాడు. మాలిక్‌ను కూడా పొలార్డ్ ఈజీగా దాటేసి.. ఈ జాబితాలో త్వరలోనే టాప్ 3కి చేరుకునే సూచనలు మెండుగా ఉన్నాయి.




# దక్షిణాఫ్రికాకు డబుల్ జాక్‌పాట్..

ప్రపంచ టెస్ట్ చాంపియన్‌గా దక్షిణాఫ్రికా నిలిచింది. ఆస్ట్రేలియాను చిత్తు చేసి డబ్ల్యూటీసీ గదను సొంతం చేసుకుంది. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్‌లో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా కంగారులను ఓడించింది. 2021లో న్యూజిలాండ్, 2023లో ఆస్ట్రేలియా టైటిల్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. రెండూ ఫైనల్‌లో భారత్‌ను ఓడించాయి. ఈసారి కంగారూ జట్టు టైటిల్‌ను కాపాడుకోవడానికి ప్రయత్నించినా నిరాశే ఎదురైంది. దక్షిణాఫ్రికా 1998 తర్వాత మొదటిసారి ఐసీసీ ట్రోఫీని గెలుచుకుని చరిత్ర సృష్టించింది. గత రెండు ఎడిషన్లతో పోలిస్తే 2023-25 ఎడిషన్ ప్రైజ్ మనీ భారీగా పెరిగింది. 2021, 2023లో మొత్తం ప్రైజ్ మనీ 3.8 మిలియన్లు (సుమారు రూ.32.49 కోట్లు) ఉంది. ఈసారి దాదాపు రూ.49 కోట్లు వెచ్చించింది. ప్రపంచ టెస్టు చాంపియన్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా జట్టుకు డబుల్ జాక్‌పాట్ తగిలింది. గతానికి కన్నా ఈసారి నగదు ప్రోత్సాహకాన్ని ఐసీసీ రెండింతలు చేయడంతో జట్టుకు భారీగా నగదు బహుమతి లభించింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో పాల్గొనే తొమ్మిది జట్లకు ఐసీసీ భారీ నగదు మొత్తాన్ని అందించింది. మొత్తంగా ఐసీసీ ప్రైజ్ మనీగా 5.76 మిలియన్లు డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.49.24 కోట్లు ఖర్చు చేసింది. విజేతగా నిలిచిన దక్షిణాఫ్రికాకు 3.6 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 30.78 కోట్లు దక్కాయి. రన్నరప్‌గా నిలిచిన ఆస్ట్రేలియాకు 2.16 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.18.56 కోట్లు నగదు బహుమతి లభించింది. మూడో స్థానంలో నిలిచిన భారత జట్టుకు ఈసారి 1.44 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.12.13 కోట్లు నగదు బహుమతి లభించింది.

# వీవీఎస్ లక్ష్మణ్‌కు కీలక బాధ్యతలు!

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తన అనారోగ్యంతో ఉన్న తల్లిని చూసుకునేందుకు ఇంగ్లాండ్ నుంచి బయలుదేరడంతో రాబోయే ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టు సన్నాహాలను భారత్ క్రికెట్ దిగ్గజం వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షించనున్నారు. గంభీర్ గైర్హాజరీలో వీవీఎస్ లక్ష్మణ్ ఈ బాధ్యతను నిర్వర్తించనున్నారు. టెస్ట్ సిరీస్‌కు సరిగ్గా ముందు గంభీర్ ఇంగ్లాండ్‌ను వీడారు. నేషనల్ క్రికెట్ అకాడమీ అధిపతి అయిన లక్ష్మణ్ అండర్-19 జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు ముందే లండన్‌లో ఉన్నారు. 'రెవ్‌స్పోర్ట్జ్' నివేదిక ప్రకారం.. గౌతమ్ గంభీర్ తిరిగి వచ్చేవరకు వీవీఎస్ లక్ష్మణ్ టీమ్ ఇండియా సన్నాహాలను పర్యవేక్షిస్తారు. గతంలో కూడా లక్ష్మణ్ దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో భారత క్రికెట్ జట్టుకు మార్గదర్శకత్వం వహించారు. అయితే గౌతమ్ గంభీర్ ఎప్పుడు ఇంగ్లాండ్‌కు తిరిగి వస్తారనేది ఇంకా తెలియదు. కాబట్టి గంభీర్ వచ్చేవరకు అంతా లక్ష్మణ్ పర్యవేక్షణలోనే ఉంటుంది. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి మ్యాచ్ జూన్ 20న జరగనుంది. ఇంగ్లాండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ కూడా టీమిండియాపై స్పందించారు. భారత జట్టు సురక్షితమైన చేతుల్లో ఉందని.. ఇంగ్లాండ్‌ను ఓడించడానికి తగినంత ప్రతిభ ఉందని క్లార్క్ అభిప్రాయపడ్డారు. అయితే సిరీస్‌లో కష్టమైన సమయాల్లో యువ జట్టు ఎలా రాణిస్తుందనే దానిపైనే అంతా ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్ అయిన తర్వాత టీమిండియా ఒక కొత్త శకంలోకి అడుగుపెట్టింది. శుభ్‌మన్ గిల్ రోహిత్ శర్మకు వారసుడిగా నియమించబడ్డాడు. రిషబ్ పంత్ వైస్ కెప్టెన్‌గా ఉండనున్నాడు. ఈ ఇద్దరు కీలక బ్యాటర్లతో పాటు రవిచంద్రన్ అశ్విన్ కూడా జట్టులో లేడు. అశ్విన్ ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మధ్యలోనే రిటైర్ అయ్యారు.



# ఆ శివుడి అనుగ్రహం ఈ 'కన్నప్ప' చిత్రంపై ఉండాలని కోరుకుంటున్నాను

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మోహన్‌లాల్

'తుడరుమ్' కంటే ఎక్కువ కలెక్షన్స్ ఇవ్వాలని మోహన్‌లాల్ అభిమానుల్ని కోరుకుంటున్నాను.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మోహన్ బాబు

మోహన్‌లాల్ గారితో నటించడం, స్క్రీన్ షేర్ చేసుకోవడం నా పూర్వ జన్మ సుకృతం.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విష్ణు మంచు

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' మూవీని అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఎం. మోహన్ బాబు నిర్మించారు. ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, పాటలు, పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఇక శనివారం నాడు కొచ్చిలో ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఇక ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో..

మోహన్‌లాల్ మాట్లాడుతూ .. 'ప్రస్తుతం అంతా ప్యాన్ ఇండియన్ ట్రెండ్ నడుస్తోంది. భాషా హద్దుల్లేకుండా సినిమాల్ని తీస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి చిత్రంలో నేను కూడా భాగమైనందుకు ఆనందంగా ఉంది. అన్ని భాషల నటీనటులు, ఆర్టిస్టులు, టెక్నీషియన్లు కలిసి ఈ మూవీని చేశారు. ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన మోహన్ బాబు గారికి, విష్ణుకి థాంక్స్. శివుడికి కన్నప్ప గొప్ప భక్తుడు. అలాంటి గొప్ప భక్తుడి కథను ఎంతో గొప్పగా నిర్మించారు. న్యూజిలాండ్‌లో ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు.



మోహన్ బాబు గారి ఫ్యామిలీ అంటే నా ఫ్యామిలీ. ఆ శివుడి అనుగ్రహం ఈ 'కన్నప్ప' చిత్రంపై ఉండాలని కోరుకుంటున్నాను. జూన్ 27న ఈ చిత్రం రిలీజ్ కాబోతోంది. ఈ మూవీ పెద్ద విజయం సాధించాలని ఆశిస్తున్నాను' అని అన్నారు.

డా. మోహన్ బాబు మాట్లాడుతూ .. ''మోహన్‌లాల్ నాకు సోదరుడి వంటి వారు. ఇక్కడ మోహన్‌లాల్‌తో ప్రియదర్శిని తీసిన 'చిత్రం' మూవీని తెలుగులో నేను 'అల్లుడు గారు' అని రీమేక్ చేశాను. అలా జీరో నుంచి మళ్లీ స్టార్ హీరోగా నిలిచాను. అలా మా బంధం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు లాల్ ఏమాత్రం మారలేదు. శారీరకంగా, మానసికంగా అలానే ఉన్నారు. స్వచ్ఛమైన ఆలోచనలు, హృదయం ఉన్నవారే ఇలా ఉండగలుగుతారు. మోహన్‌లాల్ గారు గొప్ప నటులు. ఆయన ఎంత స్థాయిలో ఉన్నా కూడా వెంట ఒక మేకప్ మెన్ మాత్రమే వస్తారు. మా అందరి కంటే సెట్‌లోకి ముందు వస్తుండేవారు. ఈ మూవీ కోసం ఇంత వరకు మోహన్‌లాల్ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. ఆయన చూపించిన ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. లాల్ గారితో నటించే అవకాశం విష్ణుకి వచ్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. నా ఇన్నేళ్ల కెరీర్‌లో ఆయనతో కలిసి ఎప్పుడూ నటించలేకపోయాను. ఇప్పుడైనా నాకు ఛాన్స్ ఇవ్వమని అడుగుతున్నాను. జూన్ 27న మా కన్నప్ప చిత్రం రాబోతోంది. అందరూ చూసి మా చిత్రయూనిట్‌ను ఆశీర్వదించండి. 'తుడరుమ్' కంటే ఎక్కువ కలెక్షన్స్ ఇవ్వాలని మోహన్‌లాల్ అభిమానుల్ని కోరుకుంటున్నాను' అని అన్నారు.

విష్ణు మంచు మాట్లాడుతూ. . ''కన్నప్ప' గురించి ఇక నేను చెప్పాల్సిన పని లేదు. మీరు ఆల్రెడీ విజువల్స్ చూశారు. ఈ మూవీ ఆ శివుడి ఆశీస్సులతోనే జరిగింది. మా చిత్రం జూన్ 27న రాబోతోంది. మోహన్‌లాల్ గారికి నేను పెద్ద అభిమానిని. ఆయన నాకు తండ్రి సమానులు. ఆయన మా కుటుంబ సభ్యులు. మోహన్‌లాల్ గారి ప్రభావం అన్ని తరాలపై ఉంటుంది. ట్రైలర్ చూస్తే మోహన్‌లాల్ గారి పాత్ర ఏంటో అర్థం అవుతోంది. ఆ సర్ ప్రైజ్ ఏంటో నేను ఇప్పుడే చెప్పలేను. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా పూర్వ జన్మ సుకృతం. మోహన్‌లాల్ గారు ఎంతో ఒదిగి ఉంటారు. ప్రభాస్ నా స్నేహితులు. మా నాన్న గారంటే ప్రభాస్‌కి ఎనలేని గౌరవం ఉంటుంది. మా మూవీని రిలీజ్ చేస్తున్న ఆశీర్వాద్ సినిమాకు థాంక్స్' అని అన్నారు.

ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ .. 'పరుశురాముడు, ఆది శంకరాచార్యులు నడయాడిన నేల ఇది. ఆది శంకరాచార్యులు శివుడికి గొప్ప భక్తుడు. కన్నప్ప కూడా గొప్ప శివ భక్తుడు. సినిమాను అందరూ ప్రేమతో, ఇష్టంతో తీస్తారు. మేం మాత్రం ఈ మూవీని శివుడికి ఓ ప్రార్థనలా తీశాం. శివతత్వాన్ని చాటేలా ఈ మూవీని తీశాం. మోహనుడు అని కృష్ణుడ్ని అంటాం. అలా నేను ఈ మూవీలో ఇద్దరు మోహన్‌లతో పని చేశాను. మోహన్ బాబు గారు, మోహన్‌లాల్ గారు అద్భుతమైన నటులు. నటనపై ప్యాషన్, డెడికేషన్, సినిమా పట్ల ఉన్న నాలెడ్జ్ గురించి మోహన్ బాబు గారి నుంచి ఎంతో నేర్చుకున్నాను. లాల్ గారి నటన గురించి నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆఫ్ స్క్రీన్‌లో లాల్ గారిని చూసిన తరువాత నేను కూడా ఆయనలానే ఉండాలని అనుకుంటున్నాను. విష్ణు ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. అయ్యప్ప స్వామి గుడిని ఈ రోజు తెరుస్తున్నారు. ఈ రోజు మా ట్రైలర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు కూడా మా సినిమాపై ఉండాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

అర్పిత్ రంకా మాట్లాడుతూ .. ''కన్నప్ప' లాంటి చిత్రంలో అవకాశం రావడం అదృష్టం. ఆ శివుడి ఆశీస్సులతోనే ఈ మూవీని చేయగలిగాం. విష్ణు గారు, మోహన్ బాబు గారు, అక్షయ్ కుమార్ గారు, మోహన్‌లాల్ గారు, ప్రభాస్ గారు వంటి వారితో పని చేయడం ఆనందంగా ఉంది. రీసెంట్‌గా నేను మోహన్‌లాల్ గారి తుడరం సినిమా చూశాను. అద్భుతంగా అనిపించింది. కన్నప్ప లాంటి చిత్రంలో నటించడం ఆనందంగా ఉంది. మా సినిమాను జూన్ 27న అందరూ చూడండి' అని అన్నారు.

ముఖేష్ రిషి మాట్లాడుతూ .. ''కన్నప్ప' కోసం విష్ణు చాలా కష్టపడ్డారు. ఇంత గొప్ప చిత్రంలో నటించినందుకు ఆనందంగా ఉంది. విష్ణు మా అందరినీ ఎంతో అద్భుతంగా చూసుకున్నారు. ఈ మూవీని ఆ శివుడు ఆశీర్వదిస్తారు. మోహన్ బాబు గారితో పని చేయడం ఆనందంగా ఉంది. కన్నప్ప టీంకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

ఆశీర్వాద్ అధినేత ఆంటోని పెరంబవూర్ మాట్లాడుతూ .. 'మోహన్ బాబు గారి సినిమా అంటే మా సినిమా. ఇది మా సొంత చిత్రం. ఈ మూవీని అందరూ ప్రేమిస్తారు' అని అన్నారు.

## హీరో నితిన్, డైరెక్టర్ శ్రీరామ్ వేణు, నిర్మాత దిల్ రాజు, శిరీష్ కాంబినేషన్ క్రేజీ మూవీ "తమ్ముడు" నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ 'భూ అంటే భూతం..' ఈ నెల 17న రిలీజ్



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ రోజు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'భూ అంటే భూతం..' రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. ఈ నెల 17న సాయంత్రం 5గంటలకు ఈ పాటను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తన మేనకోడలిని ఆడిస్తూ కథానాయకుడు పాడే సందర్భంలో 'భూ అంటే భూతం..' పాటను చిత్రీకరించారు. ఈ పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి ఆకట్టుకునేలా పాడారు.

## రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" మూవీకి ఆకర్షణగా నిలవనున్న రికార్డ్ స్థాయి భారీ హారర్ సెట్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమా డిసెంబర్ 5న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "రాజా సాబ్" సినిమాకు వేసిన భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణ కాబోతోంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను రూపొందించారు. ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు.

"రాజా సాబ్" హవేలీ సెట్ గురించి ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ స్పందిస్తూ – హవేలీలోని ప్రతి అడుగు ఒక ఎమోషన్ ను వ్యక్తీకరిస్తుంది. చూసేందుకు మాత్రమే హాంటెడ్ హౌస్ లా ఉండటం కాదు. హాంటెడ్ హౌస్ లో మనమంతా ఉన్న ఫీల్ కలిగిస్తుంది. ఈ హవేలీ చూస్తుంటే మీకు కథలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. అన్నారు.

జూన్ 16 సోమవారం "రాజా సాబ్" టీజర్ లాంఛ్ తో పాటు నేషనల్, స్టేట్ మీడియాకు ఈ హవేలీని ప్రత్యక్షంగా చూపించబోతున్నారు. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్" ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో నటిస్తుండటంతో "రాజా సాబ్" సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.



## మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి & అనంతిక సనీల్‌కుమార్ '8 వసంతాలు' విజువల్లీ పొయెటిక్, హార్ట్ టచ్చింగ్ ట్రైలర్ రిలీజ్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని , వై. రవిశంకర్ నిర్మించారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. గ్లింప్స్, టీజర్లు, పాటలు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. ఈ రోజు సినిమా థియేట్రికల్ ట్రైలర్ ని రిలీజ్ చేశారు.

'ఆడవాళ్లు నిప్పు పట్టకూడదు. అంత్యక్రియలకి కర్మ కాండలకు వాళ్లు పనికిరారు'' అంటూ ఓ క్యారెక్టర్ చెప్పిన మాటలకు ''పేగు పంచి ప్రాణం పొయ్యగలిగిన వాళ్ళం.. చితిముట్టించి మోక్షం ఇప్పించలేమా'' అంటూ అనంతిక బదులు చెప్పిన సన్నివేశంతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. ఇది కేవలం ఒక మహిళ ప్రయాణం కాదు, సమాజంలో చెరపాల్సిన మూఢనమ్మకాలకు ఎదురు నిలిచే కథని ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది.

తండ్రి చేతే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతూ, ఆనందం, ప్రేమ, విషాదం లాంటి అనుభూతులతో అనంతిక ప్రయాణం సాగుతుంది. ప్రతి వసంతం ఒక కీలక మలుపు. ఆమె ఒక కుమార్తెగా మొదలై, కొన్ని విధానాలను ఎదిరించే ధైర్యవంతురాలిగా మారడాన్ని ట్రైలర్ అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.

అనంతికా సనీల్‌కుమార్ తన పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయారు. ఆమె క్యారెక్టర్ లో ఎమోషన్స్ ని చాలా చక్కగా ప్రజెంట్ చేశారు. ఒక మటన్ షాప్‌లో జరిగే యాక్షన్ సీన్ ఆమె ధైర్యానికి ప్రతీకగా నిలుస్తుంది.

హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల ముఖ్య పాత్రలలో ఆకట్టుకున్నారు. వీరి పాత్రలు కూడా కథకు అర్థవంతమైన బలాన్నిస్తాయి. లోతైన కథలు చెప్పడంలో పాపులరైన దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి కథనాన్ని కవిత్వం లాగా అద్భుతంగా ప్రజెంట్ చేశారు.

విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ ప్రతి భావోద్వేగాన్ని అద్భుతంగా క్యాప్చర్ చేస్తుంది. హెషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం మనసుని తాకేలా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు అత్యుత్తమంగా వున్నాయి. ఆర్ట్ డైరెక్షన్ అరవింద్ ములే, ఎడిటింగ్ శశాంక్ మాలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బాబాసాయి కుమార్ మామిడిపల్లి. బోల్డ్ కథనం, అద్భుతమైన విజువల్స్, మరపురాని పెర్ఫార్మెన్స్ లతో '8 వసంతాలు' భావోద్వేగాలతో నిండిన సినిమాటిక్ అనుభూతిని ఇవ్వనుంది. ఈ మనసుకు తాకే విజువల్ వండర్ జూన్ 20న థియేటర్లలో విడుదల కానుంది.






## జూలై 5న థియేటర్ల లో సందడి చేయనున్న'లోపలికి రా చెప్తా'

కొన్ని సినిమాలు చిన్నగా స్టార్ట్ అయ్యి , పబ్లిసిటీ పరంగా క్యూరియాసిటి పెంచుతూ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తాయి. అటు మాస్ ఇటు క్లాస్ ప్రేక్షకులను ఆకట్టుకుని సక్సెస్ దిశగా పయనిస్తాయి. ఆ కోవలోని చిత్రమే" లోపలికి రా చెప్తా"మాస్ బంక్ మూవీస్ పతాకంపై కొండా వెంకట రాజేంద్ర, మనిషా జష్నాని, సుస్మిత అనాలా, సాంచిరాయ్ హీరో హీరోయిన్లుగా లక్ష్మీ గణేష్, వెంకట రాజేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న హర్రర్ బేస్డ్ కామెడీ ఎంటర్ టైనర్ చిత్రం 'లోపలికి రా చెప్తా'. కొండా వెంకట రాజేంద్ర హీరోగా నటించడమే కాకుండా ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పాటలు, పోస్టర్స్ అన్నింటినీ ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారని తెలుపుతూ.. చిత్ర విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. 'లోపలికి రా చెప్తా' చిత్రం జూలై 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లుగా తెలిపారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు వెంకట రాజేంద్ర మాట్లాడుతూ.. ''మా చిత్రంలో హీరో క్యారెక్టర్ డెలివరీ బాయ్. అందుకే చిత్రంలోని మొదటి సాంగ్‌ను ఓ డెలివరీ బాయ్‌తో విడుదల చేయించాం. ఆ పాటకు చాలా మంచి స్పందన వచ్చింది. త్వరలోనే ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నాం. సెన్సార్ కార్యక్రమాలను పూర్తయ్యాయి. జూలై 5 న గ్రాండ్‌గా థియేటర్లలోకి సినిమాను తీసుకు రానున్నాం. ప్రతిష్టాత్మకమైన సరిగమ ఆడియో కంపెనీ ఈ చిత్ర ఆడియో హక్కులు దక్కించుకుంది. అవుట్ పుట్ చూసి టీమంతా ఎంతో హ్యాపీగా ఉన్నాం. కచ్చితంగా ప్రేక్షకులను మెప్పించే సినిమాగా 'లోపలికి రా చెప్తా' నిలుస్తుంది. సహకరించిన అందరికీ ధన్యవాదాలు. త్వరలోనే గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కలుసుకుందాం'' అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756